IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

https://epaper.suryavastavam.com
బుధవారం | 17 జూలై 2024 | విజయవాడ
సంపుటి 1 | సంచిక 41
పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# కొత్త పాలసీ..



## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు

- కొత్త ఇసుక పాలసీకి ఆమోదం
- ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు
- మహిళలకు ఫ్రీ బస్సు అమలుపై ప్రణాళిక
- పౌరసరఫరాలశాఖ 2వేల కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారంటీ
- 22నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ
- ఎపి కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన పార్థసారథి
- ఉచిత ఇసుకలో వేలు పెట్టొద్దు
- చెడ్డపేరు తేవద్దు..తెచ్చుకోవద్దు
- మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,జూలై15 (సూర్య వాస్తవం):
సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన కేబినెట్ భేటీలో.. పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఇసుక పాలసీని రద్దు చేసిన ప్రభుత్వం.. కొత్త ఇసుక పాలసీకి ఆమోదం తెలిపింది. త్వరలో కొత్త ఇసుక పాలసీ విధి విధానాలు రిలీజ్ చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మరోవైపు మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేసే ప్రణాళికలపై కూడా కేబినెట్‌లో చర్చించారు. పౌరసరఫరాల శాఖ 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చేందుకు.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం ఎన్సీడీసీ

మిగతా 2లో..

# విభజన హామీలు అమలు చేయాలి

- రాష్ట్రానికి ప్రత్యేక సాయం ప్రకటించాలి
- కేంద్ర హెూం మంత్రిని కోరిన సీఎం చంద్రబాబు
- అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశం
- ఘనంగా స్వాగతం పలికిన కేంద్రమంత్రులు
- నేడు ప్రధాని మోడీ, నిర్మలతో వరుస భేటీలు



అమరావతి,జూలై15(సూర్య వాస్తవం):
కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో విభజన హామీలు అమలు చేయాలని, సమస్యల ను పరిష్కరించాలని కేంద్ర హెూం మంత్రిని సీఎం కోరినట్టు తెలిసింది. అలాగే.. పోల వం ప్రాజెక్టు అంశాన్ని కూడా చర్చించినట్టు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక సాయం ప్రకటించాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. సీఎం చంద్రబాబు వెంట రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సహా పలువురు

మిగతా 2లో..



## రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్‌వాన్స్

- అధికారికంగా ప్రకటించిన అధ్యక్ష అభ్యర్థి ట్రంప్
- వాన్స్ భార్య ఉషా చిలుకూరి.. ఎపి మూలాలున్న వ్యక్తి

వాషింగ్టన్,జూలై16 : అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరును రిపబ్లికన్ పార్టీ అధికారికంగా ఖరారు చేసింది. మిల్వాకీలో సోమవారం జరిగిన సదస్సులో ట్రంప్‌కు నామినేషన్‌ను కూడా అందజేసింది. దీంతో ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా

- మిగతా 2లో

## జమ్మూ-కాశ్మీర్‌లో ఉగ్రదాడి

- ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం
- ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తిస్వేచ్ఛ
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

శ్రీనగర్,జూలై16 :
జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్టు

- మిగతా 2లో



## 21న అఖిలపక్షం సమావేశం

విపక్షనేతగా హాజరుకానున్న రాహుల్

న్యూఢిల్లీ,జూలై15(సూర్య వాస్తవం):
ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని ఒకరోజు ముందు జులై 21నసోమవారం అఖిల పక్ష సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని పక్షాల సభా నాయకులు ఈ సమావేశానికి హాజరుకావాలని ప్రభుత్వం అహ్వానించినట్లు వర్గాలు మంళవారం తెలిపాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన రాహుల్ గాంధీ ఈ అఖిల పక్ష సమావేశానికి హాజరైన పక్షంలో పార్లమెంట్ సమావేశాలకు ముందు జరిగే సాంప్రదాయక సమావేశంలో పాల్గొనడం ఇదే మొదటిసారి అవుతుంది. కాగా..జులై 21వ తేదీని తమ పార్టీ అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నందున అఖిల పక్ష

మిగతా 2లో..



## అసెంబ్లీ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్

అమరావతి,జూలై15(సూర్య వాస్తవం):
అసెంబ్లీ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్‌ను నియమిస్తూ ఏపీ సర్కారు నియమించింది. సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల సెక్రటరీ జనరల్ రామాచార్యులు రాజీనామాతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ ప్రసన్న కుమార్ నియామకం జరిగింది. ఖమ్మం జిల్లాకు చెందిన సూర్యదేవర ప్రసన్నకుమార్ గతంలో సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌గా పనిచేశారు. లోక్ సభ స్పీకర్‌కు ఓఎస్డీగా, ఢిల్లీ శాసనసభ కార్యదర్శిగా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్యాలయ ఓఎస్డీగా కూడా విధులు నిర్వర్తించారు. ఈ ఏడాది జనవరిలో ఆయన తెలంగాణ అసెంబ్లీ సలహాదారుగా నియమితులైన సంగతి తెలిసిందే.



## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విధివిధానాలు

- కాలేజీల్లో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు
- 3,220 లెక్చరర్ పోస్టులభర్తీకి కసరత్తు
- అధికారులతో సమీక్షలో మంత్రి లోకేశ్ ఆదేశాలు


అమరావతి,జూలై15(సూర్య వాస్తవం):
రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతోన్న విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత విధానం అమలు చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన ఉన్నత విద్యపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌కు విధివిధానాలు తయారు చేయాలని సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. కళాశాలల్లో డ్రగ్స్ అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్‌పై చైతన్యానికి స్వచ్ఛంద సంస్థల సాయం కోరాలని అధికారులకు మంత్రి లోకేశ్ సూచించారు. ప్రత్యేకంగా

మిగతా 3లో..

## సుప్రీం కోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు

న్యూఢిల్లీ,జూలై15 :
సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా కోటీశ్వర్ సింగ్, ఆర్.మహాదేవన్ ల నియామకాన్ని కేంద్రం ప్రకటించింది. జస్టిస్ కోటీశ్వర్ సింగ్ జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తుండగా, ఆర్. మహాదేవన్ మద్రాస్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు. సింగ్ గత ఫిబ్రవరిలో

- మిగతా 2లో



## విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

- 24న కేంద్ర హోంశాఖ కార్యదర్శి కీలక సమావేశం
- హాజరు కావాల్సిందిగా ఇరు రాష్ట్రాల సిఎస్‌లకు లేఖ

న్యూఢిల్లీ,జూలై15 :
తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి దృష్టి కేంద్రీకరించింది. ఈనెల 24న ఢిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి హాజరుకావాలని రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. ప్రత్యేకించి షెడ్యూల్ 13లోని అంశాలపై 24న సమావేశంలో చర్చించనుంది.

- మిగతా 2లో

## కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

హల్వా తయారీలో పాల్గొన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,జూలై15 :
ఏటా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ముందు జరిగే హల్వా వేడుక నేడు జరిగింది. కేంద్ర బడ్జెట్



2024 రూపకల్పన ఆఖరు దశకు రావడంతో ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని బడ్జెట్ ప్రెస్ వద్ద హల్వా వేడుకను ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్వహించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు సహాయ మంత్రి పంకజ్ చౌధురి ఈ వేడుకలో పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్ 2024ను జూలై 23న ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. గత మూడు కేంద్ర బడ్జెట్ ల తరహాలోనే ఈసారి ప్రవేశపెట్టబోతున్న మధ్యంతర బడ్జెట్ 2024ను కూడా పేపర్ లెస్ గానే ప్రవేశపెట్టనున్నారు. అన్ని రకాల బడ్జెట్ డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ గ్రాంట్స్, ÷నాన్స్ బిల్స్ వంటి అన్ని 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్'లో చాలా సులభంగా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. సాధారణ ప్రజలకు కూడా ఈ యాప్ ద్వారా బడ్జెట్ చూసే వీలుంటుంది. ఇంగ్లీష్, హిందీలో ఉన్న ఈ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వెబ్ పోర్టల్ నుంచి కూడా యాప్ డౌన్ లోడ్ చేసుకునే వీలుంది.

పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత అన్ని రకాల బడ్జెట్ డాక్యుమెంట్లు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

మిగతా 2లో..

## గత ఐదేళ్లలో భారీగా భూ దోపిడీ

- చిత్తూరు జిల్లాలోనే మూడువేల ఎకరాలు మాయం
- మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి వెల్లడి

అమరావతి,జూలై15(సూర్య వాస్తవం):
గత ఐదేళ్లలో వైసిపి నేతలు భారీ భూదోపిడీకి పాల్పడ్డారని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మండి



పడ్డారు. గత ప్రభుత్వంలో భూదోపిడీలో వైసిపి మంత్రులు, ఎంఎల్‌ఎలు కీలక పాత్ర పోషించారని, వైసిపి మాజీ ఎంఎల్ఎలు పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి

మిగతా 2లో..

## అమరావతితో జాతీయ రహదారుల అనుసంధానం

మరో రెండు రోడ్ల నిర్మాణానికి సీఆర్డీయే ప్రణాళికలు

అమరావతి,జూలై15(సూర్య వాస్తవం):
ఏపీ రాజధానికి జాతీయ రహదారికి అనుసంధానం చేసే అంశపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్‌హైవేతో అనుసంధానం చేసేలా సీడ్ యాక్సిస్ రోడ్ తరహాలో మరో రెండు రోడ్ల నిర్మాణానికి సీఆర్డీయే ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం ఉన్న సీడ్ యాక్సిస్ రోడ్డుతో అదనంగా రాజధానిలోని ఈ-11, ఈ-13 రోడ్లను కూడా 16వ నెంబర్ జాతీయ రహదారికి లింక్ చేసేలా కసరత్తు చేస్తోంది. ఈ రెండు రోడ్లను చెన్నై ? కోల్‌కతా జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా ఎ÷-లాన్లు వేస్తోంది. మంగళగిరి ఎయిమ్స్ కోసం అభివృద్ధి చేసిన రోడ్ల మాదిరిగా కొండ అంచు నుంచి రోడ్లు నిర్మించేలా సీఆర్డీఏ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.



## తిరుమలలో వైభవంగా ఆణివారం ఆస్థానం

శ్రీరంగం నుంచి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు సమర్పణ

తిరుమల,జూలై15(సూర్య వాస్తవం):
తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థాన మహోత్సవాన్ని టిటిడి అధికారులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఉదయం ఆనంద నిలయంలోని మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామిలను అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమల పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్, చిన్న జీయర్, ఇఒ,

మిగతా 2లో..



## ఏపీలో మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్

- ఆగస్ట్ 15వ నుంచి మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్
- మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

అమరావతి,జూలై15(సూర్య వాస్తవం):
ఏపీలో మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉచిత బస్సు ప్రయాణం అమలు తేదీపై అధికారికంగా ప్రకటించింది. ఆగస్ట్ 15వ తేదీ నుంచి రాష్ట్రంలో మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్ అమలు చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సోషల్ మీడియా

మిగతా 2లో..



## రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా
# జేమ్స్ డేవిడ్‌వాన్స్

మొదటిపేజీ తరువాయి..

అత్యంత విధేయుడైన జేమ్స్ డేవిడ్ వాన్స్ పేరును ప్రకటించారు. కాగా డేవిడ్ వాన్స్ భార్య భారతీయ-అమెరికన్. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె మూలాలు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి. ఆమె తల్లిదండ్రులు భారతీయ వలసదారులుగా శాన్ ఫ్రాన్సిస్కోలో స్థిరపడ్డారు. ఉషా 1986లో పుట్టారు. ఆమె ఉన్నత విద్య అభ్యసించారు. ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక ప్రతిష్టాత్మక సంస్థలో కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. న్యూయార్క్ టైమ్స్ ప్రకారం.. ఆమె యేల్ విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. ఉషా వాన్స్ వృత్తిపరంగా కూడా మంచి ట్రాక్ రికార్డును కలిగివున్నారు. న్యాయవాదిగా నామినేట్ అవ్వడానికి ముందు ఆమె సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్ వద్ద సహాయకురాలిగా పనిచేశారు. అంతేకాదు యేల్ జర్నల్ ఆఫ్ లా అండ్ టెక్నాలజీకి మేనేజింగ్ ఎడిటర్‌గా, ది యేల్ లా జర్నల్ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా కూడా పని చేశారు. ఆమె తర్వాత ముంగెర్, టోల్లెస్, ఓల్సన్ సంస్థలకు కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేశారు. యేల్ యూనివర్సిటీలో నాలుగేళ్లపాటు పాఠ్యేతర కార్యకలాపాలు నిర్వహించిన తర్వాత కేంబ్రిడ్జ్ నుంచి ఉషా చిలుకూరికి గేట్స్ ఫెలోషిప్ దక్కింది. దీంతో ఆమె తన అధ్యయనాలను కొనసాగించారు. కేంబ్రిడ్జ్‌లో వామపక్ష, ఉదారవాద బృందాలతో కలిసి పనిచేశారు. 2014లో డెమొక్రాట్ పార్టీ సభ్యురాలిగా ఆమె రిజిస్టర్ అయ్యారు. కాగా యేల్ లా స్కూల్‌లో స్కాలర్‌షిప్ పొందిన జేమ్స్ డేవిడ్ వాన్స్‌తో ఉషా చిలుకూరికి పరిచయం అయ్యింది. ఒకరినొకరు ఇష్టపడడంతో 2014లో ఈ జంట కెంటుకీలో పెళ్లి చేసుకున్నారు. ఒక హిందూ పూజారి ప్రత్యేక నిర్వహించిన వేడుకలో ఇద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఉషా వాన్స్ తన భర్త జేమ్స్ డేవిడ్ జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగడంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా గ్రామీణంలో దిగజారుతున్న పరిస్థితులపై ఆయన ఆలోచనలకు ఒక రూపం తీసుకొచ్చి 'హిల్‌బిల్లీ ఎలిజీ' పేరిట బుక్‌గా రూపాంతరం చెందించారు. ట్రంప్ కుటుంబానికి వాన్స్ ఎలా దగ్గరయ్యారు వంటి ఆసక్తికరమైన విషయాలను ఇందులో పొందుపరిచారు. 2016లో ఈ బుక్ అమెరికాలో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది. గ్రామీణ అమెరికా ప్రజలు ట్రంప్‌ను ఏవిధంగా అధికారంలోకి తీసుకొచ్చారో ఈ బుక్‌లో వివరించారు. ఇక ఒహియో సెనేట్ సీటులో గెలుపు కోసం డేవిడ్ వాన్స్ ప్రయత్నిస్తున్నప్పుడు కూడా ఆమె తనవంతు సహకారం అందించారు. జేమ్స్ డేవిడ్ వాన్స్-ఉషా చిలుకూరి వాన్స్ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు ఇవాన్( 6), వివేక్(4), మిరాబెల్(2). రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా తన భర్త ఎంపికైన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. మా జీవితాల్లో ఏ మార్పు రావాలని కోరుకోవడం లేదు. కానీ జేమ్స్‌పై నాకు నమ్మకం ఉంది. అతనంటే నాకు చాలా ప్రేమ. జీవితంలో ఏం జరుగుతుందో వేచిచూద్దాం' అని ఒక ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. మరో ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'నేను మతపరమైన కుటుంబంలో పుట్టి పెరిగాను. నా తల్లిదండ్రులు హిందువులు. హిందుమతం వారిని మంచి తల్లిదండ్రులను చాలా మంచి వ్యక్తులుగా మార్చింది. అది చూస్తూ నేను పెరిగాను. జేమ్స్ వాన్స్ దేని కోసం ఆరాటపడుతున్నాడో నాకు. అది అతనికి సరైనదనిపించింది' అని ఆమె చెప్పారు. కాగా అమెరికా రాజకీయ వ్యవస్థలో భారతీయుల ప్రాబల్యం, మన సంస్కృతికి అక్కడి రాజకీయ నాయకులు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో తెలియజేస్తోంది. ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జె.డి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జె.డి.వాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థిక పరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలి వెళ్లిపోయారు. తల్లి మాదకద్రవ్యాలకు బానిసయ్యారు. దీంతో వాన్స్ తాతయ్య దగ్గర పెరిగారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లా జర్నల్‌కు సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన 'హిల్‌బిల్లీ ఎలెజీ' పుస్తకం అత్యధికంగా అమ్ముడు కావడంతో పాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత, ఆర్థిక రంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలను విమర్శిస్తూ వచ్చి చివరకు విధేయుడిగా మారారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జె.డి.వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకంగా హిందూ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవడం విశేషం.





# కొత్త పాలసీ..

మొదటిపేజీ తరువాయి..

నుంచి 3 వేల 200 కోట్ల రుణానికి ఆమోదం తెలిపింది. పంటల బీమా పథకానికి ప్రీమియం చెల్లింపుపై విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీ వేయాలని కేబినెట్ నిర్ణయించింది. ముగ్గురు మంత్రులతో కమిటీని నియమించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఈ నెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. ఈ మధ్య ప్రభుత్వం వరుసగా రిలీజ్ చేసిన శ్వేతపత్రాలను కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలు, పనితీరుపై కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలని.. శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై అనేక సందేహాలు ఉన్నాయని తెలిపారు. ఈ చట్టాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలే అమలు చేయలేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎవరితో చర్చించకుండానే చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. నీతిఅయోగ్ ప్రతిపాదిత చట్టానికి, గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి సంబంధం లేదని వివరించారు. ఈ చట్టం వివాదాలను పెంచే విధంగా ఉందని, ప్రజలకు మేలు చేసేదిగా లేదని అన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ల్యాండ్ రికార్డ్సు వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసేందుకు చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుకపై కమిటీ వేసి పర్యవేక్షణ చేయడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. ఇసుకపై గత ప్రభుత్వం కోర్టులకు తప్పుడు సమాచారం ఇచ్చిందని అన్నారు. పాత ఇసుక విధానం, పలు ఒప్పందాలు రద్దు చేశామని తెలిపారు. ÷ూష్ట్రంలో కౌలు రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. కౌలు రైతుల సమస్యలపై పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తామన్నారు. రాబోయే రోజుల్లో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించి ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన సాగును అందుబాటులోకి తీసుకు రానున్నామని వివరించారు. దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన మంత్రి వర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, సీఎస్, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలన్నారు. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసిందని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ చైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.




## సుప్రీం కోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు

మొదటిపేజీ తరువాయి..

ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన ఫిబ్రవరి 15, 2023న ప్రమాణ స్వీకారం చేశారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన మొదటి వ్యక్తి ఆయన. జస్టిస్ ఆర్. మహాదేవన్ మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, వెనుకబడిన తరగతికి చెందినవారు. మద్రాసు లా కాలేజీలో లా డిగ్రీ పూర్తి చేసి 1989లో లాయర్‌గా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. 25 సంవత్సరాలు, ఆయన పరోక్ష పన్నులు, కస్టమ్స్,సెంట్రల్ ఎక్సైజ్ విషయాలపై దృష్టి సారించి సివిల్, క్రిమినల్ , రిట్ కేసులలో నైపుణ్యం సాధించారు. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## విభజన సమస్యలపై
# కేంద్రం దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య సమస్యలపై తొలిసారిగా ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించనున్నారు. విభజన చట్టం షెడ్యూల్ 13లో రెండు రాష్ట్రాల్లోని విద్యాసంస్థల ఏర్పాటు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అంశాలపై మాట్లాడనున్నారు. తెలంగాణలో స్టీల్ ఫ్యాక్టరీ కోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు , ఆంధ్రప్రదేశ్‌లోనూ కడప స్టీల్ ఎ÷-లాంటు, పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులపై చర్చించనున్నారు. కొద్దిరోజుల క్రితం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కలిసిన సందర్భంలో విభజన చట్టంలోని అంశాల అమలు గురించి ప్రస్తావించిన విషయం తెలిసిందే. అటు రెండు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కోసం తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అయిన విషయం తెలిసిందే.

# విభజన హామీలు అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఉన్నతాధికారులు ఉన్నారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టు చేరగానే కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు సహా పలువురు ఘన స్వాగతం పలికారు. అనంతరం, సీఎం చంద్రబాబు నాయుడు ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా 50 అశోక్ రోడ్డులోని అమిత్ షా నివాసానికి చేరుకున్నారు. అక్కడ రాత్రి 9.30 గంటలకు ఆయనతో భేటీ అయ్యారు.మంగళవారం రాత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలోనే బస చేస్తున్నారు. బుధవారం ఉదయం ఆయన



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌లను కలవనున్నారు. మరికొందరు కేంద్రమంత్రులతోనూ చంద్రబాబు నాయుడు అపాయింట్‌మెంట్లు ఖరారైనట్టు తెలిసింది. ప్రధాని, కేంద్రమంత్రులతో భేటీలో ఏపీకి ప్రత్యేక సాయం కోరే అవకాశం ఉన్నది. ఈ నెల 23వ తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ బడ్జెట్‌లో ఏపీకి, బిహార్‌కు ప్రత్యేక సాయాన్ని ప్రకటించే అవకాశాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రబాబు నాయుడు కూడా ఈ డిమాండ్‌ను ప్రముఖంగా వారి ముందు వినిపించనున్నట్టు తెలుస్తున్నది. రెండు వారాల వ్యవధిలోనే సీఎం చంద్రబాబు నాయుడు రెండో సారి ఢిల్లీకి పయనం కావడంతో ఈ పర్యటనకు అధిక ప్రాధాన్యత ఉన్నట్టు చర్చ జరుగుతున్నది. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతున్నదని చెబుతున్నారు.

## ఏపీలో మహిళలకు ప్రభుత్వం
# గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి..

వేదికగా వెల్లడించారు. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోన్న ప్రభుత్వం తాజాగా ఈ శుభవార్త అందించింది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున విశాఖ వేదికగా సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించే ఛాన్స్ ఉంది. అయితే, మంత్రి కొద్దిసేపటికే ఈ ట్వీట్‌ను డిలీట్ చేశారు. ఇప్పటికే 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' పథకం పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకల్లో విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పథకం అమలు తీరును అధ్యయనం చేసిన రాష్ట్ర అధికారుల బృందం దీనిపై పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. పథకం అమలైతే ఆర్టీసీపై పడే భారం, ఆర్థికంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి.?, ఎదురయ్యే సమస్యలు వంటి వాటిపై వివరాలను అందులో పొందుపరిచారు. వీటన్నింటినీ పరిశీలించిన సర్కారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రూట్లలోనూ ఆగస్ట్ 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను సైతం ఆగస్ట్ 15వ తేదీ నుంచే ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. నిరుపేదలకు రెండు పూటలా కడుపు నింపేలా.. తొలిదశలో 183 అన్న క్యాంటీన్లను ప్రారంభించేలా చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి ఇప్పటికే అధికారులు క్యాంటీన్ల ఏర్పాటుకు టెండర్లు పిలవగా.. ఈ నెల 22 వరకూ గడువు ఉంది. ఈ నెలాఖరులోగా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే సంస్థలకు టెండర్లు ఖరారు చేయనుంది. గతంలో ఉన్న అన్న క్యాంటీన్ల భవనాలను రూ.20 కోట్లతో ఇప్పుడు మరమ్మతులు చేస్తున్నారు. అటు, క్యాంటీన్ల నిర్వహణ కోసం దాతల నుంచి విరాళాలు సేకరించాలని సర్కారు భావిస్తోంది. ఇందు కోసం ఓ ట్రస్ట్ ప్రారంభించి.. ప్రత్యేక వెబ్ సైట్ సైతం అందుబాటులోకి తీసుకురానున్నారు. దాతలు ఇచ్చే విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. కాగా, క్యాంటీన్లలో గతంలో కేవలం రూ.5కే ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేవారు. ఇప్పుడు కూడా అవే ధరలతో భోజనం అందించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజుల్లోనే హామీల అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తొలుత పింఛన్ల పెంపు, డీఎస్సీ ఉద్యోగాల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక పంపిణీ, అన్న క్యాంటీన్ల ఏర్పాటు వంటి వాటిపై ముందడుగు పడింది. సీఎం చంద్రబాబు.. పింఛన్ జులై 1 నుంచి రూ.4 వేలకు పెంచుతామన్న హామీని వెంటనే అమలు చేశారు. ఏప్రిల్ ఎరియర్లతో కలిపి ఒకేసారి రూ.7 వేలను పింఛనుదారులకు అందజేశారు. అలాగే, ఇటీవల ఉచిత ఇసుక విధానాన్ని సైతం ప్రారంభించి.. ఇందుకు తగిన మార్గదర్శకాలను సైతం విడుదల చేశారు. తాజాగా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుపైనా ఆదేశాలు జారీ చేశారు.

## జమ్మూ-కాశ్మీర్‌లో
# ఉగ్రదాడి

మొదటిపేజీ తరువాయి..

ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు. గతవారం కథువాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఆ తర్వాత ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పారు. కాగా జమ్మూ ప్రాంతంలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఆర్మీని కోరారు. దీంతో బలగాలు రంగంలోకి దిగి జల్లెడ పడుతూ ఉగ్రమూకలను ఏరివేస్తున్నాయి.

# 21న అఖిలపక్షం సమావేశం

మొదటిపేజీ తరువాయి..

సమావేశానికి తాము హాజరుకాలేమని టిఎంసి తెలియచేసినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. 1993లో పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో ఉన్న కాలంలో జులై 21న కోల్‌కతాలోని రాష్ట్ర సచివాలయానికి ఊరేగింపుగా వెళుతున్న కాంగ్రెస్ మద్దతుదారులపై పోలీసులు జరిపిన కాల్పులలో 13 మంది మరణించారు. మరణించిన 13 మంది కాంగ్రెస్ మద్దతుదారులకు నివాళిగా జులై 21న సంస్మరణ దినాన్ని టిఎంసి పాటిస్తోంది. ఈ కాల్పులు జరిగిన సమయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. 1998 జనవరి 1న తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సంవత్సరం జులై 21న అమరవీరుల సంస్మరణార్థం ర్యాలీ నిర్వహిస్తోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జులై 22న ప్రారంభమై ఆగస్టు 12న ముగియనున్నాయి. జులై 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.



## తిరుమలలో వైభవంగా
# ఆణివారం ఆస్థానం

మొదటిపేజీ తరువాయి..

అధికారులు పాల్గన్నారు. ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతి నాడు ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టిటిడి వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరంగం శ్రీ రంగనాథస్వామి తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం ఉదయం శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కన గల తిరుమల పెద్ద జీయర్‌స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అక్కడినుండి తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి శేఖర్ బాబు, తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం కలిసి పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడ వీధుల ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి కుమార గురుబాలన్, శ్రీరంగం ఆలయ ఆలయ జాయింట్ కమిషనర్ మారియప్పన్, తదితరులు పాల్గొన్నారు.



## గత ఐదేళ్లలో భారీగా
# భూ దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

చిత్తూరు జిల్లాల్లోనే మూడ వేల ఎకరాలు దోచుకున్నారని ఆరోపణలు చేశారు. టిటిడి మఠాల భూములను పెద్దిరెడ్డి



కుటుంబం వదల్లేదని, చట్టపరంగా విచారణ జరిపి త్వరలోనే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే రెవెన్యూ, దేవాదాయ అధికారులు విచారణ ముమ్మరం చేశారని, ఎపిలో ఉన్న గ్రానైట్ కొండలన్నీ పెద్దిరెడ్డే హస్తగతం చేసుకున్నారని, తమ భూములు కబ్జాకు గురయ్యాయని ఫిర్యాదు చేసే కాపాడుతామని ఆయన స్పష్టం చేశారు. భూములు, ఇసుక, మైనింగ్ దోపిడీకి పాల్పడిన వారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. మైనింగ్ శాఖలో అవినీతిపై ఇప్పటికే విచారణ జరుగుతోందన్నారు. ఆర్‌టిసి నుంచి ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు సంస్థలతో చర్చిస్తున్నామని, గత ఐదేళ్లలో ఆర్‌టిసిని జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని రామ్ ప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రాగానే 200 వరకు కొత్త బస్సులు రో÷-డడెక్కాయని, మరో 1200 కొత్త బస్సులు రో÷-డడెక్కనున్నాయని వివరించారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## సమస్యలపై నిలదీయాల్సిందే !

వచ్చే పార్లమెంట్ సమావేశాలు అందరికీ కీలకమే. బడ్జెట్ సమావేశాలు కావడంతో కేటాయింపులపై అన్ని రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయి. అలాగే వేతన జీవులు ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబుల కోసం ఎదురు చూస్తున్నారు. గత పదేళ్లుగా ఈ సమస్యను పక్కదారి పట్టించి నిర్మలా సీతారామన్ గారడీ విద్యను ప్రదర్శించారు. అలాగే జీఎస్టీ స్లాబులను తగ్గించాల్సి ఉంది. అనేక రకాలైన సరుకులపై ఇబ్బడిముబ్బడిగా జీఎస్టీ వేస్తున్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలపైనా ఇష్టారాజ్యంగా జీఎస్టీ వాయిస్తున్నారు. వ్యాపారులు జీఎస్టీ తదితర వెసలుబాటు కోసం చూస్తున్నారు. ఇవన్నీ కూడా చర్చించాలి. ఎంపిలు ఈ విషయాలను అవగాహన చేసుకుని, ప్రజలపై పడుతున్న భారాలపై పార్లమెంట్ వేదికగా చర్చ చేయాలి. ఇదే క్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు కూడా కేటాయింపుల కోసం ఎదురు చూస్తున్నాయి. విభజన సమస్యలపై ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కనిపిస్తోంది. ఇటీవలే ఇరు రాష్ట్రాల సిఎంలు రేంవత్ రెడ్డి, చంద్రబాబులు కలిసి చర్చించుకున్నారు. అలాగే కేంద్రం కూడా అనేక విషయాల్లో హామీలను నెరవేర్చాల్సి ఉంది. నిజానికి చట్టబద్దంగా రావాల్సిన అనేక అంశాల విషయంలో కలసి పోరాడాలన్న అభిప్రాయం గతంలో పాలించిన తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించ లేదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తూ వచ్చింది. కానీ ఇప్పుడలా చేయడానికి లేదు. సమస్యలను దాటవేయడం ఇక కుదరదు. పార్లమెంట్ సమావేశాలు జరుగబోతున్న క్రమంలో తాజాగా ఇప్పుడు ఇరు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై ఉమ్మడి అవగాహనకు రావాలి. చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. ముందుగా విభజన సమస్యలను గుర్తించి వాటిని పార్లమెంట్ ఉభయసభల్లో నిలదీయాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఇంతకాలం ఉదాసీనంగా ఉంటోంది. రాష్ట్రాలను ఉద్దరించామన్న ధోరణిలో ఉంది. ఈ క్రమంలో కేంద్రం చూసీచూడ నట్టుగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా చట్టబద్దంగా రావాల్సిన నిధులను కూడా ఉదారంగా ఇచ్చినట్లుగా ప్రకటించుకుంటోంది. అలాగే నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బుల పైనా జవాబుదారీతనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇస్తూ వచ్చిందో తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించాలి. ఈ క్రమంలో విభజన సమస్యల విషయంలో ఉమ్మడి పోరాటానికి సిద్దంకావాలి. ముఖ్యంగా ఎపిలో ఎన్‌డిఎ కూటమి సర్కార్ ఉన్నందున స్నేహపూర్వక వాతావరణంలో అయినా కేంద్రంతో పోరాడాలి. అలాగే ఆర్థికరంగం దివాళా తీస్తున్నా నగదు బదిలీ పథకాలను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థిక లోటు భర్తీ గురించి గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించ లేదు. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ నిలిపి వేతకు కూడా జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయలేకయింది. ఈ క్రమంలో ప్రైవేటీకరణను ఆపేయడంతో పాటు, దానికి నిధులు కేటాయించి బలోపేతం చేయించే బాధ్యతను టిడిపి, బిజెపిలు ఉమ్మడిగా తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. ఇంతకాలం విశాఖ ఉక్కు కార్మికులకు కేంద్రం భరోసా ఇవ్వలేకపోయింది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయకోణంలో కాకుండా కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే విధంగా నడచుకోవాలి. ప్రత్యేక హోదాను గత ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది. పోలవరం ప్రాజెక్టును అటకెక్కించారు. అదిగో... ఇదిగో అన్న ప్రాజెక్టు పనులను నత్తనడకలా చేశారు. భారీ వర్షాలు కురిసి నీరు వృధాగా పోతున్నా మరో రెండేళ్లలోను పోలవరం పూర్తి అవుతుందన్న నమ్మకం లేకుండా చేశారు. గతంలో 77 శాతం పూర్తి చేసిన పోలవరం పనులను ఐదేళ్ళ పాలనలో మరో పది శాతం కూడా పూర్తి చేయలేక పోయారు. దీనిపై కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా అధికశాతం లెక్కలు వేసి కేంద్రం మొండికేసేలా చేశారు. వివిధ అంశాలపై పార్లమెంటులో పోరాడాలని నిర్ణయించినందున, అందుకు సన్నద్దంగా ఉండాలని లెఫ్ట్ తదితర పార్టీలో కోరుతున్నాయి. పోలవరం, విశాఖ ఉక్కు,రాజధానిపై స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాల్సి ఉంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా ఎపి వెలుగొందుతోంది. మూడు రాజధానులు అంటూ ఆంధ్రుల రాజధాని అమరావతిని దేశ ప్రజల ముందు నవ్వులపాలు చేశారు. మొత్తంగా ఇరు రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలు ఇప్పుడు కేంద్రం ముందున్నాయి. బయ్యారం ఉక్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, భద్రాచలంలోని విలీన మండలాలు, నిధుల కేటాయింపు తదితర అంశాలన్నీ పరిష్కరించాల్సి ఉంది. అలాగే పోలవరం, అమరావతి, కడప ఉక్కు, భోగాపురం ఎయిర్‌పోర్టువంటివన్నీ త్వరగా పూర్తి చేసుకోవాల్సిం ఉంది. రోడ్ల విస్తరణ,ట్రిపుల్ ఆర్ రహదారి నిర్మాణం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్రం కూడా ఉదారంగా వ్యవహరిం చాలి. అభివృద్ధిపై దృష్టి సారించేలా నిధుల కేటాయింపులు చేయాలి. అలాగే విభజన సమస్యలపై కమిటీ ఇచ్చిన సూచనలు పాటించాలి. ఇరు రాష్ట్రాల సిఎంలతో కలసి చర్చించి పరిష్కారానికి చొరవ చూపాలి. ఇప్పటికే పదేళ్లు గడిచాయి. ఇంకా తాతత్సారం చేయడం ఎంతమాత్రం మంచిది కాదని గుర్తించాలి. గతానికి భిన్నంగా మోడీ తన పాలనా తీరును ముందుగా మార్చుకుంటే తప్ప వీటిని సమస్యలుగా గుర్తించలేరు.

## కర్కాటక సంక్రమణంతో .. దక్షిణాయనం ప్రారంభం

(ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,జూలై16(సూర్య వాస్తవం): ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.



## ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి

### నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి

కడప,జూలై16(సూర్య వాస్తవం): దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం



ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగినా యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని చెప్పడం వల్ల యువతో ఆందోళన నెలకొని ఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ కాలయాపన చేయడం వల్ల ఎందరో యువత ఆశలను దెబ్బతీశారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసిస్తున్నారు. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది.
ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్దంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

## స్త్రీజనోద్ధరణ పాటుపడిన యోధురాలు

విజయవాడ,జూలై16(సూర్య వాస్తవం): తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్యసాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు.మన ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తులో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాఠవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు.అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు.ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను




వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

## మాకొద్దీ తెల్లదొరమంటూ..'ఎలుగెత్తిన మహాకవి

### జాతీయ కవి శ్రీ గరిమెళ్ల సత్యనారాయణ

శ్రీకాకుళం,జూలై1(సూర్య వాస్తవం): గరిమెళ్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట



తాలూకా గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించారు.'మాకొద్దీ తెల్లదొరమంటూ..' గేయం రాసి పాడి నాటి ఉద్యమకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెళ్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే కాకుండా వారి ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెళ్ల.. దేశభక్తిపై గరిమెళ్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన జాతీయ గేయకవి, గరిమెళ్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెళ్ల ప్రవేశించారు. 'మా కొద్దీ తెల్లదొర తనమూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటిష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమ నించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటనరసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్ర యించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసారానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు..స్వాతంత్ర్యానంతరం దేశంలో ప్రబలిన అవినీతికి విసిగి వేసారిన గరిమెళ్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరతనము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరించలేదు.1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్య సమరంలో చేసిన సేవలకు గుర్తు గా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విధివిధానాలు

మొదటిపేజీ తరువాయి..
నోడల్ ఆఫీసర్ల నియామకాన్ని పరిశీలించాలన్నారు. 3,220 లెక్చరర్ పోస్టుల అంశం ప్రస్తావనకు రాగా.. న్యాయపరమైన చిక్కులు తొలగించి భర్తీకి కసరత్తు చేపట్టాలని చెప్పారు. పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ పక్రియ ఉండాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు తగ్గడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాజకీయ ప్రమేయం లేకుండా నియామకం జరగాలి. ప్రతిభ ఆధారంగా, పారదర్శకంగా పోస్టుల భర్తీ పక్రియ చేపట్టాలి. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్ ఇయర్, ఎగ్జామినేషన్ షెడ్యూల్, క్యాలండర్ రూపొందించాలి. నిర్ణీత సమయంలో పరీక్షలు నిర్వహణ, ఫలితాల ప్రకటన చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి అని' అధికారులకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.



రూ.3,480 కోట్లు బకాయిలు ఇవ్వలేదని, దీంతో విద్యార్థుల ధ్రువపత్రాలు ఆయా సంస్థల్లోనే ఉండిపోయాయని చెప్పారు. పాత ఫీజు రీయింబర్స్ మెంట్‌పై విధివిధానాలు రూపొందించాలని విద్యాశాఖామంత్రి నారాలోకేశ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. విద్యాదీవెన, వసతి దీవెనకు సంబంధించి గత ప్రభుత్వం 3,480 కోట్లు బకాయిలు విధించిన సంగతి తెలిసిందే. బకాయి విడుదల చేయకపోవడంతో ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు ఉన్నాయి. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 3220 లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. న్యాయపర చిక్కులను తొలగించి త్వరగా పోస్టుల 'గత ఐదేళ్ల నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్స్ తగ్గాయి. అడ్మిషన్స్ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. అడ్మిషన్లను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కేసుల వివరాలను డ్యాష్ బోర్డులో పొందుపర్చాలి. ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల పక్రియ, ఫీజులు ఏ మేరకు ఉండాలి, రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్ షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కోసం కాలేజీల ఎంపిక గురించి చర్చ జరిగింది అని' మంత్రి నారా లోకేశ్ తెల్చి చెప్పారు. ఇదే కాక ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు అంశాలపై మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు.

## కష్టాల కొలిమిలో కౌలు రైతులు

### పంట వేసింది మొదలు నష్టాలే
### భూ హక్కులు లేకపోవడంతో తిప్పలు

నిజామాబాద్,జూలై16(సూర్య వాస్తవం): కౌలురైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర రంగాలకు చెందిన వారికి వ్యవసాయం చేసే ఆసక్తి లేకపోవడంతో పాటు సాగు కష్టాలను ఎదుర్కొనే పరిస్థితులు లేక తమ భూములను కౌలుకు ఇచ్చేస్తుంటారు. ప్రభుత్వం ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు విడతలుగా అందిస్తున్న రైతుబంధు సాయం పట్టాదారైన రైతుల ఖాతాల్లోనే జమ అవుతోంది. పంటను సాగు పంట అమ్ముకోవడానికీ తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రతీ సీజన్‌లో ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏయే పంటలు సాగు చేస్తున్నారు. అనే వివరాలను వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు.

అధికారులు సైతం పట్టా పాసు పుస్తకం ఉన్న రైతుల వివరాలను మాత్రమే ఆన్‌లైన్ చేస్తున్నారు. తమకు రైతుబంధు సాయం ఎక్కడరాదో అన్న భయంతో పంట సాగు చేయకుండా పట్టా పాసుపుస్తకం ఉన్న భూ




చేసిన కౌలు రైతు పేరు ఎక్కడా లేకుండా పోయింది. ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధులో కౌలు రైతు ఊసే లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. పంటలు సాగు చేసి ఎరువులు, కలుపు తీయాల్సిన పరిస్థితుల్లో పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. బ్యాంకులు సైతం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. గతంలో కౌలు రైతులకు రుణ అర్హత కల్గిన కార్డులను జారీ చేసేవారు. కొత్తగా జారీ చేసిన డిజిటల్ పాస్ పుస్తకాల్లో పట్టాదారు పేరు మినహా ఇతర కాలం ఎక్కడా లేదు. దీంతో కౌలు రైతులకు శాశ్వతంగా అడ్డుకట్టపడింది. పెరుగుతున్న పెట్టుబడులు రోజురోజుకూ పంట పెట్టుబడులు పెరుగుతున్నాయి. సొంత భూములు లేక కౌలుపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వం గుర్తించడం లేదు. పంటసాగు పెట్టుబడి కోసం ప్రభుత్వం నుంచి సహకారం అందక, పండించిన పంట అధికారికంగా అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. భూ యజమానులకు మాత్రంముందుగానే చేతికి అందుతోంది. కష్టపడి పనిచేసే రైతులకు ఎక్కడా సహాయం అందడం లేదు. వ్యవసాయమే తప్ప ఇతర పని చేయలేని కౌలు రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంట తీసుకున్న అప్పులు, వాటి వడ్డీకే సరిపోతోంది. కౌలు డబ్బులు కాకుండా రైతు కుటుంబ సభ్యుల కష్టం పోనూ ఎరువులు, విత్తనాలకు అధికంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఈ వానాకాలం సీజన్‌లో అయినా కౌలు రైతులను గుర్తించి అర్హత కార్డులు ఇచ్చి ప్రభుత్వం బ్యాంకు రుణాలు అందించేలా చూడాలని కౌలు రైతులు కోరుతున్నారు. అమ్ముకోవడానికి సైతం తిప్పలుకౌలు రైతులకు



యజమానులు సైతం కౌలు రైతు పంటను తమపేరున నమోదు చేసుకుంటున్నారు. వివరాలు అన్ని భూ యజమాని పేరిట ఉండడంతో కౌలు రైతు పండించిన పంట విక్రయించే సమయానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కౌలు రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలు, సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించేటప్పుడు భూయజమాని వివరాలు ముందస్తుగా ఉండడంతో వారి ఖాతాల్లో పంట విక్రయానికి సంబంధించి సొమ్ము జమ అవుతోంది. తిరిగి వారి ఖాతాల్లో నుంచి తీసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. దీంతో కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టం జరిగినా పరిహారం సైతం కౌలుకు ఇచ్చిన భూ యజమానికే వర్తిస్తుందని కౌలు రైతులు చెబుతున్నారు.

## కాల్వలపై ఆక్రమణలు తొలగించాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పురపాలిక పరిధిలో కాల్వలపై ఆక్రమణలు తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎం.డి. నజీర్ కోరారు. మంగళవారం ఆయన ఈ విషయమై మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణానికి ప్రధానమైన డ్రైనేజీ కాలువ రామేశ్వరం నుండి కొత్తపల్లి వరకు ఉందని, గత ప్రభుత్వము పాలకులు వార్డ్ కౌన్సిలర్లు రామేశ్వరం నుంచి 25వ వార్డ్ మట్టి మసీద్ వరకు కాలువ పూడికను తీసి కొత్తగా ఇరువైపులా గోడ నిర్మించారని, ప్రస్తుతం మట్టిమసీద్ నుండి 25వ వార్డ్ 27వ సచివాలయం వరకు దాదాపు 400 మీటర్లు ఇరువైపులా అక్రమ కట్టడాలు కట్టివున్నారని, కావున పరిశీలించి ఆ కాలువ పూడికను తీసి అక్రమ కట్టడాలు తొలగించి కాల్వకు ఇరువైపులా గోడలు నిర్మించాలని కోరారు. ప్రజలు అనారోగ్యానికి డెంగు, మలేరియా అటువంటి వ్యాధులతో ఇబంది పడుతున్నారని తెలిపారు. కావున తక్షణమే తగుచర్యలు తీసుకొనవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో విజేతలైన చిన్నారులకు ఎమ్మెల్యే అభినందన



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఈనెల 12 నుండి14 వరకు హైదరాబాద్ కెవిబిఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ తైక్వాండో చాంపియన్ షిప్ ఆటలలో పాల్గొని సబ్ జబనియర్ బాలురు 21 కిలోల కేటగిరీలో నిహాల్ (బంగారం), 23 కిలోల కేటగిరీలో ఎం.వి. సాయి దినేష్ (వెండి), బాలికలు 24 కిలోల కేటగిరీలో ఐ. బీ మాంషీ (బంగారం), 29 కిలోల సబ్జూనియర్ బాలికల కేటగిరీలో కె. త్రివేణి (బంగారం), కేడెట్ బాలికలు 51 కిలోల కేటగిరీలో ఆర్. మహితా రెడ్డి (బంగారం), పూమ్సే కేడెట్ బాలికల కేటగిరీలో ఎస్. అక్సా (బంగారం) సాధించగా వారందరినీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ బీసీ అధ్యక్షులు మురళీ మోహన్, కొచ్ కమల్ సంతోష్, రాజేష్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన కూటమి జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, సోమవారం మంగళగిరి లోని జనసేన పార్టీ అధ్యక్షులును కేంద్ర పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. అదే విధంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి విజయం సాధించినందుకు పవన్ కళ్యాణ్ అరవ శ్రీధర్ ను సన్మానించారు. అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గంలో పలు రకాల సమస్యలు గురించి ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి,జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పనులు త్వరగా పూర్తి చేయ్యాలి

**-గత ప్రభుత్వంలో ఒక్క స్వయం ఉపాధి పథకం కూడా అమలు కాలేదు**

**-జగన్ పాలనలో కార్పొరేషన్ల నిధులు నిర్వీర్యమయ్యాయి**

**-కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చెయ్యాలి**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి**



అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం): కడప రేణిగుంట జాతీయ రహదారి పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప రేణిగుంట జాతీయ రహదారి అతి ప్రమాదకమైనదని తూర్పున చెన్నై పడమర ముంబై మాహ నగరాలను కలిపే రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.2254 కోట్లతో 122 కిలోమీటర్ల పొడవు గల నాలుగు వరుసల రోడ్డును మంజూరు చేసిందని 2023 అక్టోబర్లో టెండర్ ప్రక్రియ అయిందన్నారు. లక్ష్మీ ఇన్ఫ్రా సంస్థ టెండర్ తగ్గించుకుందని 9 నెలలైనా ఇంకా పనులు మొదల పెట్టనేలేదని ఆయన తెలియ జేశారు. 100 హెక్టార్ల అటవీ భూమికి సంబంధించి అనుమతి రాని కారణంగా పనులు మొదలు పెట్టలేదని వారు చెప్పారని కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జఫ్ఫాన్ చేసుకుని అటవీ అనుమతులు తెప్పించి త్వరగా పనులు మొదలు పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లు కాంగ్రెస్ నిధులు సమృద్ధిగా ఉండేవని తెలిపారు. అందులో కొన్ని లక్షల మంది సభ్యులతో కూడిన రుణాలు పొంది స్వయం ఉపాధి పథకాలు అమలు చేశారనీ అన్నారు. జగన్ గత ప్రభుత్వ పాలనపై కార్పొరేషన్ నిధులు లేక నిర్వీర్యం అయ్యాయని. గత ఐదు సంవత్సరాలలో ఒక్క స్వయం ఉపాధి పథకం అమలుకాలేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిందని కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేసి భారీ ఎత్తున స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు.

## వృద్ధురాలి హత్య కేసును గంటల వ్యవధిలోనే చేదించిన పోలీసులు



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పట్టణంలోని వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో సోమవారం జరిగిన వృద్ధురాలి హత్య కేసునుగంటల వ్యవధిలోనే చేదించిన 1 టౌన్ పోలీసులు ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాపాడు మండలం కేతవరం గ్రామానికి చెందిన, వన్ టౌన్ పరిధిలోని నేతాజీ నగర్ లో నివాసముండే చెందిన గడ్డమీది బాల నాగమ్మ (71) కుమారుడు, మున్సిపల్ సర్వేయర్ సురేష్ సి.కె దిన్నె మండలం ఉటుకూరు గ్రామానికి చెందిన బనగాని జయచంద్రుడు కుమార్తె ఉష నాగమనీష ను తన ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకున్నాడని కక్ష్య పెంచుకున్న జయచంద్రుడు సోమవారం మధ్యాహ్నం సుమారు 3.45 గంటల సమయంలో పెట్రోల్ బాటిల్ తో ఉటుకూరు నుంచి మోటార్ సైకిల్ పై వచ్చి గడ్డమీది బాలనాగమ్మ ఇంటికి వచ్చి ఆమె పై పెట్రోల్ పోసి అంటించగా ఆమె అక్కడిక్కడే కాలిన గాయలతో మరణించిందని వివరించారు. సంఘటన పై మృతురాలి భర్త గడ్డమీది రామయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేస్తున్న ప్రొద్దటూర్ 1 టౌన్ యస్.ఐ మంజునాథ్ మరియు సిబ్బంది సి.కె దిన్నె మండలం ఉటుకూరు గ్రామానికి వెళ్లి హత్య చేసిన ముద్దాయి అయిన జయచంద్రుడు ను అతని ఇంటి వద్ద సోమవారం రాత్రి అదుపులోకి తీసుకొని, ప్రొద్దటూర్ 1 టౌన్ సి.ఐ శ్రీకాంత్ వద్ద హాజరు పరచగా అతన్ని ఈ కేస్ లో అరెస్ట్ చేశారని తెలియజేశారు. ఈ సంఘటన కుంటుంబ కలహాలు, మనస్పర్థలు వల్ల జరిగిందన్నారు. గంటల వ్యవధిలోనే కేసును చేదించి ముద్దాయిని అరెస్ట్ చేసిన ప్రొద్దటూర్ 1 టౌన్ సి.ఐ శ్రీకాంత్, యస్.ఐ. మంజునాథ్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్ళు జగన్ నాయక్, రహంతుల్ల, ఎ. జగన్నాథ్ రెడ్డి, తిరుపతయ్య కానిస్టేబుళ్ళు గంగాధర్, సూర్యుడు, రవీంద్ర నాయక్ హోం గార్డ్ రంజిత్ రెడ్డి, చిన్న పెద్దన్న లను ఆయన, కడప జిల్లా ఎస్పీ అభినందించి వారికి తగు రవర్డులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు.

# రోడ్డుపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**- తహసిల్దార్ కు ఎస్సీల వినతి**

దువ్వూరు, సూర్య వాస్తవం : దువ్వూరు ఎస్సీ కాలనీ వద్ద రోడ్డుపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని తహసిల్దార్ కు స్థానిక ఎస్సీ ప్రజలు వినతి పత్రం అందజేశారు .మంగళవారం దువ్వూరు గ్రామం ఎస్సీ కాలనీ వాసులు దువ్వూరు నుండి మైదుకూరుకు వెళ్ళు జాతీయ రహదారిలో అక్రమ కట్టడాలు తొలగించాలని ఎస్సీ కాలనీ వాసులు జేస్టాది ఆశీర్వాదం, జ్యేస్టాది సునీల్ కుమార్ తదితరులు తహసిల్దార్ ఉమారాణి కి వినతిపత్రం అందజేశారు. రహదారిలో అక్రమ కట్టడాలు నిర్మించడం వలన రహదారిలో వెళ్లాలంటే అసౌకర్యంగా ఉందని తెలిపారు. కనీసం రహదారిలో పోయ్యేందుకు పాదాచారులకు, ద్విచక్ర వాహనదారులకు కనీసం రోడ్డు ప్రక్కకు వెళ్ళుటకు మార్గం లేకుండా దారి పొడవునా రోడ్డు మీదకు ఇండ్లు నిర్మించుకున్నారని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని ఫలితంగా మా కాలనీ ప్రాంతంలో చాలా ప్రమాదాలు జరిగాయని వారు గుర్తు చేశారు. అదేవిధంగా పుల్లారెడ్డిపేటలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు మా కాలనీలోని చర్చికి పిల్లలు భక్తులు వెళ్లాలంటే రోడ్డు మార్గాన చాలా ఇబ్బందులు గురవుతున్నామని తెలిపారు. కావున వెంటనే సంబంధిత అధికారులు అక్రమంగా నిర్మించిన ఇండ్లపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు రెండు స్పీడ్ బ్రేకర్లు వేయాలని అధికారులకు సూచించారు. ఈ వినతి పత్రమును జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ కు, ఆర్ అండ్ బి అధికారులకు ఫ్యాక్స్ ద్వారా పంపడమైనదని తెలిపారు.ఈ ఫిర్యాదిలో ఆశీర్వాదం, సునీల్ కుమార్, ఓబులేష్ మరో 20 మంది కలిసి వినతిపత్రం అందజేశారు.



## అనంత రాజుపేట ఇన్నోవా కారును ఢీకొన్న బైక్, ఇద్దరికీ తీవ్ర గాయాలు



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం): రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజు పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం హైదరాబాద్ నుండి తిరుపతి వెళుతున్న ఇన్నోవా కారును రైల్వే కోడూరు నుండి రాజంపేట వైపు వెళుతున్న టీఎస్ ఎఫ్ బీ 7327 నంబరు మోటర్ బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. హుటాహుటిన స్థానికులు గమనించి, తీవ్రంగా గాయపడి ఇద్దరని108 కు ఫోన్ చేసి, వాహనం వచ్చిన అనంతరం వాహనంలో రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదాన్ని గల కారణాలు బైకు వేగంగా రావడమే బైకును అదుపు చేయలేక ఢీకొనిందని స్థానికులు ఆరోపణ, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మామిడి తోట కంచేరాతి కూసాలు విరగగొట్టిన వారిపై చర్యలు తీసుకోండి



రాయచోటి సూర్య వాస్తవం: ఎస్పీ సారు తమ పొలానికి వేసుకున్న కంచ రాతి కూసాలను విరగొట్టడమే కాకుండా కంచ వైరును కూడా పూర్తిగా నాశనం చేసిన పెద్దివిటి చెనరాయుడు అతని కుమారులు ఆంజనేయులు పెద్దివిటి శివయ్యతో పాటు అతని మామ కొడుకులు మహేష్ మనోహర్ అదేవిధంగా అతని తమ్ముని కొడుకులు శేఖర్ సంతోష్ లో కలిసి తమ పొలం కంచెను విరగొట్టి లక్షల రూపాయలు నష్టం చేశారని వారిపై చర్యలు తీసుకోండి సారు అంటూ బాధితులు వీరబల్లి మండలంలోని తొట్టికాడ హరిజనవాడకు చెందిన వీరబల్లి నాగన్న రాయచోటిలోని మీడియాతో వాపోయారు. తమ భూమికి ఆనుకొని ఆన్న 12 గుంటలు భూమి ఉండగా అందులో మొక్కలు నాటుకొని పునాది కూడా వేసుకోవడం జరిగిందని ఈ భూమి తన పొలానికి అనుకొని ఉండడంతో తమ అనుభవంలోనే ఉండడం వలన ఈ భూమిని తాము ఉపయోగించుకున్న నేపథ్యంలో వారు తమపైకి దాడికి దిగి తమ కంచెను విరకొట్టేసారని రోధించారు. ఈ నెల 9న జిల్లా ఎస్పీ గారికి కూడా ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. స్థానిక ఎస్సై చంద్రమోహన్ కు జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయగా ఎలాంటి స్పందన లేదన్నారు. కనీసం సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించిన పాపానా పోలేదన్నారు. తాము అప్పో సప్పో చేసి ఉన్న పొలాన్ని సాగు చేసుకుంటూ తమ జీవనం కొనసాగించుకొం టుండగా కొందరు దౌర్జన్యంగా తమ పొలంలోకి వచ్చి తమకు హాని కలిగించేలా చేస్తూతమకు ఇష్టం వచ్చిన చోట చెప్పుకోపోండి అంటూ బెదిరిస్తున్నారన్నారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పీ గారు చొరవ తీసుకొని తమ పొలంలో కంచ విరకొట్టి తమకు నష్టం వాటిల్లె లా చేసిన బాధితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని తమకు నష్టపరిహారం చెల్లించాలా చూడాలని బాధితులు కోరుతున్నారు.

## మానసవీణ పుస్తకావిష్కరణ

మైదుకూరు సూర్య వాస్తవం: జివిఎల్ లావణ్య రచించిన (మానసవీణ మనోగతరాగములు) అనే కవితా సంపుటిని 2024 జూలై 17వ తేదీ బుధవారం సాయంత్రం 5.30లకు కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆవిష్కరిస్తున్నట్లు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, సభ నిర్వాహకులు ఆచార్యమూల మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గా ప్రముఖ వైద్యులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా జమ్మలమడుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు సి నారాయణ రెడ్డి, పుస్తక సమీక్ష చేయడానికి రాజంపేట ఎక్స్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సరిగోపుల లక్ష్మీనారాయణ, ఆత్మీయ అతిథులుగా సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామ ప్రసాద్ రెడ్డి, మానస సంస్థల అధినేత కె చిన్నపరెడ్డి, వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బి గంగాధర్ విచ్చేయనున్నారు. లావణ్య గారి కుటుంబ సభ్యులు,ఆత్మీయుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం లో కవులు,రచయితలు,సాహితీ మిత్రులు పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నారు.

# ప్రసిద్ధ చారిత్రక, పురావస్తు దర్శనీయ ప్రదేశాలకు నిలయం అనంతపురము జిల్లా

అనంతపురం సూర్య వాస్తవం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అతి పెద్ద జిల్లాగా ప్రాముఖ్యత చెందిన అనంతపురము జిల్లా చారిత్రక, పురావస్తు పరంగా చరిత్రలో ఉన్నత స్థానం పొందింది. అనంతపురము జిల్లాకు ఆ పేరు అనంతసాగరం అనే పెద్ద చెరువు నిర్మాణం (1364 సామాన్య కాలం)వల్ల వచ్చింది. ఈ చెరువును ఆనాటి విజయనగర రాజైన బుక్కరాయ-1 (1356-1376) యొక్క ముఖ్య ఉద్యోగి అనంతరస చిక్కదేవ వడయార్, తన రాజు పేరుమీదుగా అనంతసాగరం చెరువుకు తూర్పున రాజు పేరుతో బుక్కరాయసాగరం అనే గ్రామాన్ని నిర్మించడం జరిగింది. పడమరవైపున రాజు యొక్క పట్టమహిషి అయినటువంటి అనంతమ్మ పేరు మీదుగా అనంత సాగరం చెరువును నిర్మించాడు. తరువాతి కాలంలో అనంత సాగరమే అనంతపురముగా పిలువబడింది. దేశంలోనే ఒకే జిల్లాలో చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న అనేక పెద్ద పెద్ద చెరువులు అనంతపురము జిల్లాలోనే ఉండటం ఒక విశేషం.అనంతపురము జిల్లా ప్రాచీన కాలం నుండే వర్తక వాణిజ్యాలు, విలువైన వజ్రాల గనులకు ప్రసిద్ధి చెందింది. ప్రాచీన కాలంలో వజ్రాలు, బంగారము మరియు ఇనుప గనుల త్రవ్వకాలు జరిగాయి. ఈ జిల్లాలో జీవనదులు ఎక్కువగా లేకపోయినను ఆనాడు పరిపాలించిన వివిధ రాజ వంశాల వారు అనేక చెరువులు త్రవ్వించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడ్డారు. 19వ శతాబ్దం రెండవ అర్ధ భాగం మరియు 20వ శతాబ్దం మొదటి అర్ధ భాగంలో బ్రిటిష్ ఉన్నతాధికారులైన రాబర్ట్ బ్రూస్ ఫుటే, కల్నల్ మెకంజీ, ఫిలిప్ మేడోస్, టేలర్, రాబర్ట్ సన్ మరియు చాలా మంది బ్రిటీష్ మరియు భారతీయ చరిత్రకారులు, పురావస్తు శాస్త్రజ్ఞులు, భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు ఒక క్రమబద్ధమైన అన్వేషణ మరియు త్రవ్వకాలు జరిపి, అనేక పురాతన స్థలాలను గుర్తించి, పురావస్తు త్రవ్వకాలలో పురాతన వస్తువులను, పనిముట్లను వెలికి తీసి జిల్లా చరిత్రను నిర్మించడానికి గొప్ప సమాచారాన్ని సేకరించి పెట్టారు. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా తమ అన్వేషణలో భాగంగా అతి ప్రాచీనమైన 20,000 సంవత్సరాల కాలంనాటి పురాతన మానవ పుర్రెను కల్యాణదుర్గం, రాయదుర్గం మధ్యన నరసాపురం గ్రామం వద్ద సేకరించడమైనది. ఇది ఆనాటి పురా మానవ సంచారమునకు సంబంధించిన అతి ముఖ్యమైన ప్రాచీనమైన ఆనవాళ్ళుగా నిలిచాయి. అనంతపురము జిల్లాను అతి ప్రాచీన కాలం నుండి చిన్న, పెద్ద ఎన్నో రాజవంశాలు పరిపాలించాయి. ఇందులో ముఖ్యంగా గుత్తికి సమీపానే గల ఎర్రగుడి శిలా శాసనం ద్వారా ఈ ప్రాంతం మౌర్య చక్రవర్తి అశోకుడి పాలనలో ఉన్నట్లు ఖచ్చితమైన ఆధారాలు తెలుస్తున్నాయి. మౌర్యుల తరువాత శాతవాహనులు (శాసనాకోట), కదంబులు, పశ్చిమ గాంగులు, పల్లవులు, బాదామి చాళుక్యులు, బాణులు, రేనాటి చోళులు, నొలంబ పల్లవులు, కళ్యాణి చాళుక్యులు, హొయసాలులు, విజయనగర రాజులు, పాళీయగార్లు, ముస్లిం రాజవంశాలు (మొఘలులు, నిజాములు), మరాఠాలు, మైసూర్ పాలకులు (హైదర్ అలీ, టిప్పు సుల్తాన్), మరియు బ్రిటీష్ పాలకులు అనంతపురము జిల్లా పరిసర ప్రాంతాలను పరిపాలించడం జరిగినదిగా చారిత్రక, పురావస్తు ఆధారాల ద్వారా తెలుస్తోంది. తదుపరి నిజాంల కాలంలో దత్త మండలాలుగా పిలువబడిన (అనంతపురము, కడప, కర్నూల్, బళ్ళారి మరియు తుముకూరు రీజియన్ లోని పావగడ తాలూకాలు) ఈ ప్రాంతాలలో మొదటి ప్రిన్సిపల్ కలెక్టర్ గా 1800 సంవత్సరంలో సర్ థామస్ మన్రో బాధ్యతలు చేపట్టి అనతికాలంలోనే జిల్లా వాసుల అభిమానాన్ని చూరగొన్నాడు. సర్ థామస్ మన్రో తన కార్యాలయం మరియు నివాస స్థలం అనంతపురములోనే ఏర్పరచుకున్నాడు. నాటి స్మారక స్థలాలు నేటికినూ మన అనంతపురము జిల్లా కేంద్రంలో చూడవచ్చును. వివిధ రాజవంశాల మరియు పాలకుల కాలంలో జిల్లా అంతటా అనేక ప్రాముఖ్యమైన, ప్రఖ్యాతిగాంచిన, చారిత్రక ప్రాధాన్యత కలిగిన అనేక దేవాలయాలు, కోటలు నిర్మించబడ్డాయి. కాలక్రమంలో ఆయా కోటలు, దేవాలయాలు, ప్రదేశాలు శిథిలావస్థ చేరుకొనుట మరియు ఆక్రమణ దారులతో కుచించుకుపోవుట తదితర కారణాల రీత్యా మసకబారుతున్న వాటి యొక్క ప్రాముఖ్యతకు తిరిగి జీవం పోసి, వాటిని పరిరక్షించి భావితరాలకు అందించే బృహత్తర బాధ్యతను రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చారిత్రక నిర్మాణ, పురావస్తుస్థల, శిధిలముల చట్టము- 1960 ప్రకారంగా ఆయా చారిత్రక, పురావస్తు ప్రాధాన్యత కలిగిన కట్టడాలను గుర్తించి, పరిరక్షించి సంరక్షిస్తున్నది. అనంతపురము జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వారి మార్గ నిర్దేశకత్వంలో జిల్లాను సందర్శించు సందర్శకులు, జిల్లా ప్రజలకు ఆనాటి వైభవాన్ని తెలిపేలా చారిత్రక, వారసత్వ కట్టడాలు, దేవాలయాలు, కోటలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా, పిలిగ్రిమేజ్ సెంటర్లు గా అభివృద్ధి చేయుటకై నిర్ణయించి, కొన్ని చారిత్రక, పురావస్తు ప్రాధాన్యత కలిగిన కట్టడాలు, దేవాలయాలను టూరిస్ట్ సెంటర్లుగా ఎంపిక చేయడమైనది. అనంతపురము జిల్లాను సందర్శించిన ప్రతి ఒక్కరు జిల్లా యొక్క ఘనమైన వారసత్వ సంపదైన కోటలు, దేవాలయాలను సందర్శించి, జిల్లా యొక్క చరిత్రను తెలుసుకొనే నిమిత్తం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, వారి యొక్క నిర్దేశంలో రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ, దేవాదాయ శాఖ మరియు పర్యాటక శాఖల ఉమ్మడి ఆధ్వర్యంలో సర్క్యూట్ లను ఏర్పాటు చేయబోవుట జరుగుచున్నది. ఇవి భవిష్యత్తులో అనంతపురము జిల్లాను సందర్శించే సందర్శకులకు అద్భుతమైన అనిర్వచనీయమైన అనుభూతిని కలిగిస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు. ఇవి ఆదిమానవుడు మొదలు ఆధునిక బ్రిటీష్ కాలం వరకు కూడా చరిత్ర ప్రాముఖ్యత పొందిన అనేక కట్టడాలు, మతపరమైన దేవాలయాల వివరాలు ఇలా ఉన్నాయి.



కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**1. చింతల వెంకటరమణ స్వామి మరియు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాలు, తాడిపత్రి, అనంతపురము జిల్లా.**

తాడిపత్రి పట్టణ మధ్య భాగములో శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయము పెమ్మసాని రామలింగనాయని కుమారుడైన శ్రీ తిమ్మనాయనిచే, నిర్మాణమైనట్లు తాడిపత్రి కైఫియత్ ద్వారా తెలుస్తున్నది. బహుశా క్రీ.శ. 1510- 1525 సం.ల మధ్య కాలములో నిర్మాణము జరిగియుండవచ్చునని భావించడమైనది. ఈ తారీఖులు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి యైన శ్రీ కృష్ణదేవరాయల పాలన కాలంతో (1509-1529) సరిపోలుతున్నాయి. ఈ ఆలయ స్తంభాలపై రామాయణ, భాగవత గాథలలోని ఘట్టాలు చెక్కబడ్డాయి. ఇవి చూపురులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

**2. బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, తాడిపత్రి, అనంతపురము జిల్లా**

విజయనగర సామ్రాజ్య ప్రభువు శ్రీ విరూపాక్ష రాయల కాలంలో తాడిపత్రి ప్రాంత మండలేశ్వరుడైన, పెమ్మసాని రామలింగనాయడు 15వ శతాబ్దములో సుమారు 1460- 1475 సం.. ల మధ్య కాలములో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయము. పెన్నానది ఒడ్డున తాడిపత్రిలో నిర్మించడం జరిగింది. ఈ దేవాలయము అద్భుతమైన శిల్పసంపదతో అలలారుతున్నది. ఆలయమును సందర్శించిన సందర్శకులు ఆలయంలోని శిల్పసంపదను చూచి ముగ్ధులవుతారు. ఈ కట్టడం ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి అధీనంలో ఉన్నది.

**3. శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవాలయం, కసాపురం గ్రామం, గుంతకల్లు మండలం. అనంతపురము జిల్లా.**

అనంతపురము జిల్లా, గుంతకల్లు మండలము, కసాపురం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం ఉన్నది. ఈ దేవాలయంలోని మూలవిరాటైన శ్రీ ఆంజనేయ స్వామివిగ్రహం విజయనగర సామ్రాజ్య పాలకుడైన శ్రీ కృష్ణ దేవరాయలు (1509-1529) యొక్క గురువైన వ్యాసరాయలుచే క్రీ.శ 1521 సంవత్సరములో ప్రతిష్ఠించినట్లు చెప్పబడుచున్నది. ఈ ఆలయమును కన్నడ భక్తులు, తెలుగు భక్తులు అత్యధికంగా సందర్శించుకుంటారు. ముఖ్యమైన పర్వదినాలలో ఆలయమునకు విశేష సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించబడుచున్నవి.

**4. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, పెన్నహోబిలం గ్రామం, ఉరవకొండ మండలం, అనంతపురము జిల్లా.**

ఆంధ్రప్రదేశ్ లో నవ నారసింహ క్షేత్రములలో అతి పురాతనమైనది మరియు స్వయంభు క్షేత్రములలో మొదటిది అహోబిలంకాగా, రెండవది పెన్నహోబిలం క్షేత్రముగా ప్రఖ్యాతిగావించినది. ఈ దేవాలయము శాలివాహన శకం 1478 సంవత్సరములో శ్రీ కృష్ణదేవరాయల వారిచే అనంతపురము - ఉరవకొండ రహదారి ప్రక్కన పెన్నానది 3 కిలోమీటర్ల దూరమున గల ఒక గిరిపై శ్రీ పెన్నహోబిల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము నిర్మింపబడి ఉన్నది. శ్రీ స్వామి వారికి అభిషేకించిన తీర్ధమంతయు పాదము క్రింద భాగమున ఉన్న బిలము ద్వారా పోయి పెన్నానదిలో కలుస్తుంది. అందువల్ల ఈ క్షేత్రానికి పెన్నహోబిలం అని పిలవబడుతోంది.

**5. గుత్తి కోట, గుత్తి, అనంతపురము జిల్లా.**

గుత్తి కోట చాళుక్యుల కాలములో కట్టబడినదని భావిస్తారు. లభ్యమైన శాసనాల ప్రకారంగా క్రీ.శ. 1076-1126 వరకు పాలించిన త్రిభువనమల్ల పశ్చిమ చాళుక్య రాజు విక్రమాదిత్య కాలం నాటిదిగా గుత్తికోటను నిర్ధారించవచ్చు. కోట మరియు చారిత్రక నిర్మాణా లు చాళుక్యుల కాలం నాటివని చెప్పవచ్చును. గుత్తికోటను విజయనగర రాజులు పటిష్టం చేశారు. విజయనగర సామ్రాజ్య కాలంలో గుత్తికోటను సామ్రాజ్యానికి నాభిగా పేర్కొనేవారు. వెంకటపతిరాయ2(1584-1614) పాలనలో గుత్తికోట కుతుబ్ షాహీల చేతుల్లోకి వచ్చింది. క్రీ.శ.1746లో మురారి రావు ఆధ్వర్యములో మరాఠులు దీనిని జయించారు. 1775 లో హైదర్ అలీ గుత్తి కోటను తొమ్మిది నెలల నిర్బంధము తర్వాత వశపరచుకొనెను. 1799 లో టిప్పుసుల్తాన్ మరణానంతరము జారువర్ ఖాన్ అనే ముస్లింగా మారిన బ్రాహ్మణ సేనాని ఆధీనములో ఈ కోట ఉండగా నిజాము తరపున బ్రిటిషు కల్నల్ బౌజర్ కోటను ఆక్రమించుకొని బ్రిటిషు వారి పాలనలోకి తెచ్చాడు. కొండ దిగువన యూరోపియన్ స్మశానవాటిక ఉంది. ఇక్కడ 1827 జూలై 6న పత్తికొండ (కర్నూలు జిల్లా)లో కలరాతో మరణించిన సర్ థామస్ మున్రో మృతదేహాన్ని ఉంచబడింది.

**ఇతర చారిత్రక, పురావస్తు, ఆలయ సంబంధిత దర్శనీయ ప్రదేశాలు :**

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, వారి మార్గ నిర్దేశకత్వములో రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ, దేవాదాయ శాఖ మరియు పర్యాటక శాఖలు కలిసి అనంతపురము జిల్లాను ఒక టూరిస్ట్ హబ్గా రాష్ట్రంలోనే మొదట స్థానంలో నిలిపేందుకు ప్రయత్నాలు ఆరంభించడమైంది. ఇందులో భాగంగా జిల్లా సందర్శనకు వచ్చిన సందర్శకులకు జిల్లా యొక్క చారిత్రక ప్రాముఖ్యతను తెలియజేస్తూనే, వారికి మానసికోల్లాసం కలిగించేందుకు మరియు నిరుద్యోగ యువతకు ఉపాధి చూపేందుకు టూరిజం పోటెన్షియాలిటీ కలిగిన మరికొన్ని ప్రదేశాలను, దేవాలయాలను, కోటలను గుర్తించడమైనది. వాటి వివరాలు...

1. కోన రంగనాథస్వామి దేవాలయం, ఆలూరుకోన, తాడిపత్రి మండలం, అనంతపురము జిల్లా.
2. మల్లిఖార్జున దేవాలయం, కంబదూరు మండలం, అనంతపురము జిల్లా.
3. రామ, కృష్ణ దేవాలయములు, రాయదుర్గం కోట, రాయదుర్గం మండలం, అనంతపురము జిల్లా.
4. నేమకల్లు అంజనేయస్వామి దేవాలయం, మురిడి గ్రామం, హీరేహల్ మండలం, అనంతపురము జిల్లా.
5. సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం, పంపనూరు గ్రామం, ఆత్మకూరు మండలం, అనంతపురము జిల్లా.
6. మల్లోబుల నరసింహస్వామి దేవాలయం, పంపనూరు గ్రామం, ఆత్మకూరు మండలం, అనంతపురము జిల్లా.
7. శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం, బూదగవి గ్రామం, ఉరవకొండ మండలం, అనంతపురము జిల్లా.
8. శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం, చుక్కలూరు గ్రామం, తాడిపత్రి మండలం, అనంతపురము జిల్లా.
9. కుందుర్పి ఫోర్ట్ గ్రామం, కుందుర్పి గ్రామం మండలం, అనంతపురము జిల్లా.
10. పీస్ మెమోరియల్ హోల్, అనంతపురము జిల్లా.
11. శిల్పారామం, అనంతపురము జిల్లా.



# భారత్ బాస్కెట్ బాల్ టీంలో కే.ద్వారకనాథ్ రెడ్డి ఎంపికవడం జిల్లాకు గర్వకారణం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం టౌన్ (సూర్య వాస్తవం):** భారత్ బాస్కెట్ బాల్ టీంలో అనంతపురం నగరానికి చెందిన కే.ద్వారకనాథ్ రెడ్డి ఎంపికవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. భారత్ బాస్కెట్ బాల్ టీంలో జిల్లాకు చెందిన కే.ద్వారకనాథ్ రెడ్డి ఎంపికకాగా, బాస్కెట్ బాల్ క్రీడాకారుడు మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని ద్వారకానగర్ కు చెందిన కే.ద్వారకనాథ్ రెడ్డి అండర్– 18లో భారత్ బాస్కెట్ బాల్ టీంకి ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు కే.ద్వారకనాథ్ రెడ్డి తండ్రి ద్వారాక హరినాథరెడ్డి మాట్లాడుతూ శ్రీలంకలోని కొలంబోలో జూలై 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగిన అండర్ –18 లో ఏషియన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ (ఏబిసి)లో భారత్ తరపున కే.ద్వారకనాథ్ రెడ్డి గెలుపు పొందడం జరిగిందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ (ఎఫ్.ఐ.బి.ఏ) ఆధ్వర్యంలో మాల్దీవులులోని అమెన్జార్డెన్ నగరంలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే పోటీలలో అండర్– 18లో భారత్ బాస్కెట్ బాల్ టీంకి తన కుమారుడు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి మధ్యప్రదేశ్ లోని ఇండోర్లో జరిగే శిక్షణ క్యాంపులో పాల్గొననున్నట్లు తెలిపారు. తన కుమారుడు కే.ద్వారకనాథ్ రెడ్డి బెంగళూరులోని జైన్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడని, భారత్ బాస్కెట్ బాల్ టీంకి ఎంపిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ తన కుమారుడిని అభినందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డిఓ షఫీ, బాస్కెట్ బాల్ కోచ్ ఎల్.వంశీ రెడ్డి, తల్లి చంద్రిక, సోదరి, తదితరులు పాల్గొన్నారు.

## చమర్తిని కలిసిన ఒంటిమిట్ట, సిద్ధవటం నాయకులు



**రాజంపేట సూర్య వాస్తవం :** టీడీపీ పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు మంగళవారం రైల్వే కోడూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రాంతాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ఉన్న పలు రకాల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాలా కార్యకర్తలకు అండగా ఉంటానని, కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి దోహదపడుదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర డైరెక్టర్ మైనారిటీ నాయకులకు గుల్జార్ భాష, ఒంటిమిట్ట సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రతాప్ రాజు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, ఓబులవారి పల్లె మాజీ జెడ్పిటిసి రమణయ్య యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబుబకర్, సిద్ధవటం సర్పంచ్ ప్రతాప్, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 18 నుండి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం




**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం న్యూస్ :** ఈనెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన మండల అధ్యక్షుడు రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమిలో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టనున్న క్రియాశీలక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్, ఫకీరయ్య, జనసైనికులు హరి, చిన్న మహేష్ ,పాల్గొన్నారు.

## కువైట్ లో గుండెపోటుతో చంచర్ల పల్లె వాసి మృతి

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** మండలంలో చెంచర్ల పల్లెకు చెందిన నాగేశ్వర 50 అనే వ్యక్తి కువైట్ లో ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు మృతిని భార్య దేవి తెలిపారు. ఈ సందర్భంగా మృతుడు నాగేశ్వర బ్రతుకుతెరువు కోసం 15 సంవత్సరాల క్రిందట కువైట్ వెళ్లారని సోమవారం ఉదయాన్నే కువైట్ నుంచి ఫోన్ వచ్చిందని ఆమె తెలిపారు. మృతుడు చాగలగుట్టపల్లెకు చెందిన వ్యక్తి దేవిని వివాహం చేసుకొని చెంచర్లపల్లిలో స్థిరపడ్డారని ముగ్గురు పిల్లలను పోషించుకోవడం కోసం కువైట్ వెళ్లారని, మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహమైందని చిన్న కుమార్తెకు ఆగస్టు 24వ తేదీన పెళ్లి నిశ్చయించారని మృతుని భార్య తెలిపింది. మృతుడు కువైట్ వెళ్లినా ఎలాంటి సంపాదన అందలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె కోరారు.



# కుర్రాళ్ళు..... జరభద్రం

**-అతివేగం, ర్యాష్ డ్రైవింగ్లతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నా యువత**

**- రోడ్డు భద్రత నిబంధనలు పాటించరు**

**- అనంతపురం నగరంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు**

**- కొరవడిన అధికారుల నిఘా**





**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** అనంతపురం జిల్లాలోని రహదారులపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు క్షతగాత్రులు కాగా.. మరికొందరు ప్రాణాలు కోల్పోయి తమను నమ్ముకున్న కుటుంబానికి కన్నీళ్లు మిగిల్చుతున్నారు. ముఖ్యంగా యువత మితిమీరిన వేగం, సూచికలు పాటించకపోవడం, మద్యం తాగి వాహనాలు నడపడం.. ఇలా కారణం ఏదైనా ప్రమాదాల బారిన పడి ప్రాణాలను పోగొట్టుకున్నారు. అతివేగమే ప్రాణాల మీదకు తెస్తున్నది. నాణ్యత లేని వాహనాలు, నిరంతర సరైన నిఘా లేకపోవడం, రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్ల కొందరు అతిగా మద్యం సేవించి అతి వేగంతోనే వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారు. రాష్ట్ర రహదారుల వెంట పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు బైకులు నడుపుతున్నారు. ఫలితం గా తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరైతే హెల్మెట్ ధరించకపోవ డంతో తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మరణిస్తున్నారు. ర హదారులపై ఉన్న సూచికలు పాటించడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. యువత మితిమీరిన వేగంతో వాహనాలను గమనించక వెనుక నుంచి వచ్చి ఢీకొడుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడపుతున్న వారిపై కేసులు నమోదు చేయాలి. స్పీడ్ గన్ ద్వారా వేగాన్ని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలనీ నగర వాసులు కోరుకుంటున్నారు.

**రోడ్డు ప్రమాదాల నియంత్రణ ఏదీ...!?**



రోడ్డు భద్రత నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు.... కానీ యువత మాత్రం అందుకు భిన్నంగా బైకులు నడుపుతున్నారు. తెల్లవారుజామున, రాత్రి వేళల్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రుల్లో మద్యం తాగి ట్రిపుల్ (ముగ్గురు) కూర్చొని వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. మంగళవారం నాడు అనంతపురం నగరంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రాజహంస అపార్ట్మెంట్ దగ్గర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అతివేగంగా వచ్చి కారుని వెనుక నుంచి డీ కొట్టడంతో ఈ ప్రమాదంలో బైక్ మీద ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది . అతిగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ముందస్తు ప్రణాళికతో వెళితే అన్నింటి విజయాలే..

**-తనకు మరో జిల్లాకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకి, డీజీపీ కి కృతజ్ఞతలు..**

**-ఆత్మీయ వీడ్కోల సభలో.. జిల్లా ఎస్పీ గారు**

**-సమర్థవంతమైన అధికారికి ఘనమైన వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ యంత్రాంగం...**



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం):** నూతనంగా ఏర్పడిన జిల్లాలో మొట్టమొదటిసారిగా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించ.. తన ముందు ఎన్నో సవాళ్లు ఉంటాయనుకున్న, అయితే మీ అందరి సహకారం వల్లే అన్ని సవాళ్లను అధిగమించి అన్నింట జిల్లాను ఒక విజయ పతంలో నడిపించామంటే ఇందులో మీరందరూ భాగ్య స్వామిలేనని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి కొనియాడారు. మంగళవారం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో జిల్లా నుండి బదిలీపై ( పార్వతీపురం) మన్యం జిల్లాకు వెళుతున్న జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ గారికి, జిల్లా అదనపు ఎస్పీ ఎన్ విష్ణు అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐ లు, ఎస్బి, డిపిఓ ఏ ఆర్ స్పెషల్ పార్టీ, సెబ్, ట్రాన్స్పోర్ట్, తదిత అధికారులు, గజమాలలతో దుశ్యాలువులతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ , తాను ఎన్నికల ముందు జిల్లాకు వచ్చాను మొదటి పోస్టింగ్ ఎస్పీగా కొత్త జిల్లాకు రావడం జరిగిందని, తాను బాధ్యతలు చేపట్టినాటి నుండి హోంగార్డు స్థాయి నుండి ఉన్నతాధికారుల వరకు తనకు బాగా సహకరించడం వల్లే, సర్వాంత్రిక ఎన్నికలలో సక్సెస్ కాగలగమన్నారు. అంతేకాక జిల్లాలో విఐపి, వీవీఐపీల ప్రోగ్రాములు జరిగినప్పుడు శాంతి భద్రతల విషయంలో ఎటువంటి లోటు పాట్లు జరగకుండా వాటిని సక్సెస్ చేయడంలో మీ అందరి కృషి ఎనలేనిది అన్నారు. హోంగార్డ్ నుండి ఉన్నతాధికారుల వరకు, తనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమర్థవంతంగా పనిచేశారని కితాబ్ ఇచ్చారు. పోలీసు వ్యవస్థలో ప్రధానంగా ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి పనిలో పూర్తిగా అవగాహన చేసుకున్నప్పుడే అన్నింట సక్సెస్ అవుతారన్నారు. మీ అందరి సహకారం వల్లే ఈరోజు రాష్ట్రస్థాయిలో అధికారులు వద్ద ఒక మంచి పేరు రావడం జరిగిందని, తనపై మరింత నమ్మకంతో బాధ్యత పెంచే విధంగా మంగళవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిజిపి మరొక జిల్లాకు పనిచేసే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకు నూతనంగా వచ్చే అధికారులకు కూడా సహాయ సహకారాలు అందించి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. అదనపు ఎస్పి ఎన్ విష్ణు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవరెడ్డి బదిలీపై వెళుతున్నారంటే ఎంతో బాధాకరమని , ఒక మంచి అధికార వద్ద పనిచేశామన్న సంతృప్తిని మాకు కలిగించిందని, ఎస్పీ వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అదనపు ఎస్పీ ఎన్ విష్ణు తెలిపారు.

**ఒక సమర్థవంతమైన అధికారి వద్ద పనిచేశాం**

జిల్లా పోలీస్ శాఖలో పని చేయాలంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి , అటువంటి వాటిని అన్నిటిని అధిగమించి పనిచేశామంటే జిల్లా ఎస్పీ సహకారం వల్లే సాధ్యమైందని పలువురు డిఎస్పీలు సిఐలు పేర్కొన్నారు. ఎన్నికలు విఐపి, వీఐపీల ప్రోగ్రాములలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించామంటే అది ఎస్పీ సహకారం వల్లే సాధ్యమైంది అన్నారు. ఇలాంటి ఉత్తమమైన అధికారి వద్ద మేము పని చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి ఎస్పీ వద్ద భవిష్యత్తులో పనిచేసే అదృష్టం మాకు మరొకసారి రావాలని పలువురు అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్ విష్ణు , సుబ్రహ్మణ్యం, ఏ ఆర్ డి ఎస్ పి జెడ్ విజయ్ కుమార్ , దిశా డిఎస్పి శ్రీనివాసరావు, జిల్లాలోని డిఎస్పీలు, వాసుదేవన్ శ్రీలత కంజక్షన్ భాజీజాన్ సైదు, శ్రీనివాసులు, ఏవో సుజాత, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సిసి రాఘవేంద్ర,,సిఐలు, ఏ . అర్. అర్ ఐ,ఆర్ఎస్ఐలు ఎస్సైలు, డిపిఓ ఎస్బి, ఏ ఆర్, సిబ్బంది అందరూ పాల్గొని జిల్లా ఎస్పీనీ గజమాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.


# హరిత అనంతంగా మార్చుదాం : కలెక్టర్ వినోద్ కుమార్



**నార్పల, సూర్య వాస్తవం:** ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి హరిత అనంతగా మార్చుదా మని మన జిల్లా సర్వోన్నతాధికారి కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. నార్పల మండలంలో మంగళవారం సాయంత్రం సందర్శించారు. నార్పల మండల కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ లో భాగంగా 300 మొక్కలు నాటడానికి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులతోనూ , వాచ్ అండ్ వార్డ్ మెంబర్ తోను, ప్రిన్సిపల్ తోను ఉపాధి హామీ సిబ్బంది అందరితోనూ మాట్లాడి ప్రతి మొక్కను ను కూడా బ్రతికే విధంగా సూచనలిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఆకుపచ్చని ఆశయాలతో అనంత జిల్లా అభివృద్ధికి తోడ్పడుతానని పచ్చని చెట్ల ప్రగతికి సోపానమని,: మనసా వాచా నమ్మి ప్రకృతిలోని సమతుల్యత స్థితి యొక్క అవసరాన్ని గుర్తిస్తూ మొక్కల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ వనాల కోసం విరివిగా మొక్కలు నాటుతానని, మన ఊరు రా వాడవాడలా ఇంటా బయట అన్నిచోట్ల మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతలు కూడా స్వీకరించి అనంతపురం జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దుతానని జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్కరితో కూడా ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కురగానిపల్లి నుండి నార్పలకు వచ్చేటువంటి రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రెండు కిలోమీటర్ల దూరం మొక్కలు నాటే కార్యక్రమంలో 400 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి,ఏపీడి అనురాధ , ఎంపీడీవో ఏసీ .రాముడు తహసీల్దార్ లక్ష్మీనారాయణ,ఏపీవోలు ఈసీ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు తొలి ఏకాదశి..!

**- సాంప్రదాయాలకు దూరమవుతున్న గ్రామీణ ప్రజలు**



**దువ్వూరు, సూర్య వాస్తవం :** నేడు తొలి ఏకాదశి పండుగను నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ శుక్లపక్ష ఏకాదశి జూలై 16వ తేదీరాత్రి 8 గంటల 33 నిమిషాలకు ప్రారంభమవుతుందని, అదే సమయంలో ఈ ఏకాదశి జులై 17వ తేదీ రాత్రి 9 గంటల రెండు నిమిషాలకు ముగుస్తుందని వేద పండితులు చెబుతున్నారు. కనుక తొలి ఏకాదశి ఉపవాసం నేడు బుధవారం రోజున చేయాల్సి ఉంటుంది. ఏకాదశి ఉపవాసం ఉన్నవారు మర్నాడు అంటే ద్వాదశి తిథి సూర్యోదయం తర్వాత మాత్రమే ఏకాదశి వ్రతం నిర్వహిస్తారు. తద్వారా తిథి హిందూమతంలో దేవశయని ఏకాదశి తిథికి ప్రత్యేకప్రాముఖ్యత ఇవ్వబడిందని పెద్దలు తెలుపుతున్నారు. ఏకాదశి తిథి ప్రతినెల రెండుసార్లు వస్తుంది. ప్రతి ఏకాదశికి దాని సొంత ప్రాముఖ్యత ఉంది. నేడు తొలి ఏకాదశి రోజున ప్రపంచాన్ని పోషించే శ్రీ మహావిష్ణువును పూజిస్తారు. ఈ నేపథ్యంలో ఆషాడమాసంలో వచ్చే తొలి ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు క్షీర సాగరంలో యోగనిద్రకు చేరుకుంటాడు. తిరిగి నాలుగు నెలల తర్వాత కార్తీక మాసంలో శుద్ధ ఏకాదశి రోజు మేలుకొంటారని ప్రతీతి, ఈ నాలుగు నెలల కాలాన్ని చతుర్మాసం అని అంటారని ప్రతీతీ. తొలి ఏకాదశి పండుగను గ్రామీణ ప్రాంతాలలో గత కొన్ని సంవత్సరాల క్రితం పండుగను చాలా వైభవంగా జరుపుకునే వారని, ప్రతి ఇంటిలో పిండి వంటలు వారం రోజుల ముందు నుంచే గ్రామీణ ప్రాంతాలలో చేసుకునే వారని, రాను రాను ప్రస్తుతము తొలి ఏకాదశి పండుగ జరుపుకునే వారే చాలా తక్కువ అయ్యారని గ్రామ పెద్దలు తెలుపుతున్నారు. ప్రస్తుతము పండగలకు పిండి వంటలు ఇంటిలో చేసుకోకుండా బజారు కెళ్ళి తెచ్చుకుంటున్నారు. ఏదిఏమైనా తొలి ఏకాదశి పండుగ నేడు జరుపుకోవడం విశేషం.

## ధర్మ పరిరక్షణకు, త్యాగానికి ప్రతీక మోహర్రం



**రాయచోటి సూర్య వాస్తవం:** ధర్మ పరిక్షణకు, త్యాగానికి ప్రతీకగా మోహర్రం నిలుస్తుందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిఅన్నారు. ధర్మ పరిరక్షణ, శాంతియుత సమాజ స్థాపన కోసం మ్మహమ్మద్ ప్రవక్త మనువడు హజ్రత్ ఇమామ్ హుసేన్ చేసిన ప్రాణ త్యాగం మానవాళికి దివ్య సందేశాన్ని అందిస్తోం దన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన ఇమామ్ జీవితం వర్తమాన సమాజానికి ఆదర్శ ప్రాయమ న్నారు. ముస్లింలు, హిందువులూ కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు ప్రజలమధ్య సఖ్యతను, ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. భగవంతుడి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరజిల్లాలని, వర్షాలు సంవృద్ధిగా కురిసి పంట పొలాలుతో సశ్యశ్యామలంగా ఉండాలని, మత సామరస్యం వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి మోహర్రం శుభాకాంక్షలు తెలిపారు.

## ఘన సన్మానం...మీ సేవలు మరచిపోలేం సర్



**అనంతపురం (సూర్య వాస్తవం):** విధి నిర్వహణలో మీరు అందించిన సేవలు మరచిపోలేం. వృత్తిపరంగానే కాకుండా, వ్యక్తిగతంగానూ మీరిచ్చిన సహకారం జీవితంలో ఎప్పటికీ గుర్తించు కుంటాం. కసి, క్రమశిక్షణ, పట్టుదల మిమ్మల్ని చూసే నేర్చుకున్నాము. మీ రుణం తీర్చుకోలేనిది సర్. భవిష్యత్ లో మీరు మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని మనసారా కోరుకుంటున్నామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సేవలను పోలీస్ పీ.ఆర్.ఓ వద్దే వెంకటేష్ సహా పలువురు పోలీస్ అధికారులు కొనియాడారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేసి బదిలీ అయిన మాధవరెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆయనకు పూలమాలలు, శాలువలతో సత్కరించారు. విధి నిర్వహణలో మాధవరెడ్డి అందించిన సేవలను కొనియాడారు.

## అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను పరిశీలించిన బత్యాల

**రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె (సూర్య వాస్తవం):** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం సంజీవ పురం వద్ద ఉన్న అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల రాయలు పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తున్నారా అనే విషయాన్ని తరగతి గదులలో ఉన్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు వసతులు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని కూడా ప్రత్యేకంగా పరిశీలించారు. భోజన బోధన లు ఎలా ఉన్నాయని ప్రతి ఒక క్లాసుకు వెళ్లి అందరిని పరిశీలించారు.

## గుమ్మేపల్లిలో హరిత " అనంత" కార్యక్రమం



**నార్పల సూర్య వాస్తవం:** సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి గారి ఆదేశానుసారం హరిత "అనంత" కార్యక్రమాన్ని గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ ఎంపీడీవో బివి రమణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఉపాధి హామీ ఎపిఓ శ్రీదేవి మంగళవారం గుమ్మేపల్లి గ్రామం నుండి పాపినే పాల్యం గ్రామం వరకు రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందదన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఈసీ దామోదర్ టెక్నికల్ అసిస్టెంట్లు నారాయణస్వామి, అనిల్ అలివేలమ్మ, మోహన్, హరినాథ్ , శ్రీనివాసులు, ఓబులేసు, తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గణేశం రమణారెడ్డిని పరామర్శించిన రెడ్యం



**ఖాజీపేట సూర్య వాస్తవం:** ఖాజీపేట మండలం, చెన్నముక్క పల్లె పంచాయతీ, కొత్త నెల్లూరుకు చెంది, ప్రస్తుతం పుల్లూరు పంచాయతీ కోటంగురు వాయపల్లెలో కాపురం ఉంటున్న గణేశం రమణా రెడ్డి ప్రమాదవశాత్తు కాలికి తీవ్ర గాయమై చెన్నై లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది కోటంగురువాయ పల్లె లోని వారి స్వగృహంకు రావడం జరిగింది. వైసీపీ నేత, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి మంగళవారం సాయంత్రం గణేషం రమణా రెడ్డి ని పరామర్శించి, జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకొని త్వరిత గతిన కోలుకోవాలని రెడ్యంఆకాంక్షించారు.


## బాధిత మైనర్ బాలికకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**నార్పల సూర్య వాస్తవం:** గత రెండు రోజులక్రితం అత్యాచార యత్నానకి గురైన మైనర్ బాలికను మంగళవారం శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వెళ్లి పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కలిగించారు. నార్పల కు విచ్చేసిన ఎమ్మెల్యే మైనర్ బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి నిందితుడు నాగరాజుకు శిక్ష పడేలా చూస్తామన్నారు. నియోజక వర్గంలోని అన్ని పాఠశాలలలో బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు,ఆకుల విజయ్ కుమార్ బాబు,ఆకుల అనిల్,అకులా రవితేజ,చంద్రబాబు, పరంధమ,ప్రసాద్,గవ్వల లక్ష్మీ నారాయణ, వళ్ళం పవన్ కుమార్,వేణు తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగ సమస్యలు పరిష్కారానికై వినతి



**మైదుకూరు సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మైదుకూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో లక్ష్మీ ప్రసన్న గారికి రైతాంగ సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైఎస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూనూతన ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సాగు సాయం 20వేల రూపాయలను వెంటనే రైతన్న ఖాతాల్లో జమ చేయవలెనని, తెలంగాణ ప్రభుత్వం సాగు సహాయం కింద ఎకరానికి 15 వేల రూపాయలు అందజేస్తున్నదని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎకరానికి 15000 రూపాయలు సాగు సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని. ఖరీఫ్ ప్రారంభమైనందున కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయవలెనని, ఎం ఆర్ పి ధరలకే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మైదుకూరు నియోజకవర్గ మరియు మైదుకూరు మండల కమిటీ నాయకులు ఎన్ సుబ్బారెడ్డి, కత్తి నాగిరెడ్డి, కొమ్మినేని చెన్నయ్య, కొట్టే రామ్మోహన్, కొమ్మినేని లక్ష్మయ్య , ధన పాల నారపు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు గొడుగుల వితరణ



**తవణంపల్లి సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లాలోని ప్రముఖ ప్రముఖ పారిశ్రామికవేత్త పైమాఘం సుగుణకర్ రెడ్డి ప్రతి సంవత్సరం పేద ప్రజలకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తుంటారు. అందులో భాగంగా ఈ సంవత్సరం తవణంపల్లి మండలం అరగొండ మేజర్ గ్రామపంచాయతీ నందు నివసిస్తున్నటువంటి 500 కుటుంబాలకు వర్షాకాలం ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ప్రజల కోసం మరోసారి ముందడుగు వేసి తన సొంత నిధులతో అరగొండ గ్రామపంచాయతీ నందు నివసిస్తున్న గ్రామస్తులకు ఉచితంగా మంగళవారం గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పైమాఘం సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పుడు కురుస్తున్నటువంటి వర్షాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి నా వంతు సహాయంగా ప్రజలకు గొడుగులు వితరణ చేయడం జరిగిందని దేవుడు నాకు శక్తి ఇచ్చినంత కాలం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరగొండ పంచాయతీ సర్పంచ్ టీ. మల్లు దొరై, పైమాఘం ప్రశాంత్ కుమార్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా గొడుగు దానం చేసిన పైమాగం సుగుణాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు ప్రజలు తెలియజేసుకున్నారు.

## కన్నుల పండుగలా సీతారాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట



**చౌడేపల్లి సూర్య వాస్తవం:** మండలంలోని దిగువపల్లి పంచాయతీ కొలింపల్లిలో సీత లక్ష్మణ సమేత శ్రీరాముల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట జరిగింది. అనంతరం సాంప్రదాయపద్ధంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. నిర్వాహకులు నారాయణప్ప వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు ఉదయాన్నే విగ్రహ ప్రతిష్టను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలు హోమాలు నిర్వహించి పూర్ణాహుతి దావించారు. అనంతరం సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగల నిర్వహించారు. ఈ ప్రాంతం నుండే కాక ఇతర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయ విగ్రహ ప్రతిష్ట కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వాహకులు భక్తులకు భోజన వసతి కల్పించారు.

## 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు

**-ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు**



**గూడూరు సూర్య వాస్తవం:** ఈ నెల 18 వ తేది నుంచి 28 వ తేది వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారన్నారు. ఈ నెల 18 నుంచి 28 వ తేది వరకు అనగా 10 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని నాయకులు ఒక యజ్ఞం లా భావించి గ్రామస్థాయిలో తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం పీఓసీ కె మోహన్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు 5 లక్షల ప్రమాద జీవిత భీమా, 50 వేల రూపాయలు ప్రమాద భీమాసౌకర్యం లభిస్తుందని తెలిపారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కుందర్తి నాగార్జున, వంశీ, మండలాల అధ్యక్షులు, నాయకులు దామవరపు బాల సుబ్రమణ్యం, రౌతు శివకుమార్, గోను క్రాంతి కుమార్, అక్బర్, సోమిసెట్టి మనోజ్, సుమన్, సాయి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ప్రమాదంలో యువతి మృతి

**నారాయణవనం సూర్య వాస్తవం:** నారాయణవనం మండలం పాలమంగళం దళితవాడ సమీపంలో తిరుపతి–చెన్నై రహదారిపై ప్రమాదం జరిగింది. నాగలాపురం మండలం నందనం ఆదిఆంధ్రవాడకు చెందిన హేమంత్ కుమార్, అతని భార్య భానుప్రియ (20) ఆదివారం బైకుపై తిరుపతి నుంచి ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో ఎదురుగా వచ్చిన కారు వీళ్లను ఢీకొట్టింది. దీంతో ఎగిరి ఎదురుగా వస్తున్న లారీ కిందపడటంతో భానుప్రియ మృతి చెందింది. భర్త పుత్తూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



## అక్రమంగా ఇటుక బట్టీల వ్యాపారం : పట్టించుకోని పట్టని అధికారులు



**పాలసముద్రం సూర్య వాస్తవం:** పాలసముద్రం మండలంలో మూడింతల లాభాలు గడిస్తున్న ఇటుక బట్టీల వ్యాపారులు. ఎలాంటి పన్నులూ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మండలంలో గత వైకాపా ప్రభుత్వంలో స్థానిక నాయకులతో కుమ్మక్కైఇటుక బట్టి వ్యాపారులు ఐదు సంవత్సరాల పాటు ఇటుక బట్టీలు తయారుచేసి అధిక మొత్తంలో తమిళనాడుకు తరలించి మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగించారు. ఇటుక బట్టీల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణా లేకపోవడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా రోజు రోజుకి మండలంలో పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. మండలవ్యాప్తంగా 13 పంచాయతీలలో10 నుండి15 ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క దానికీ అధికారిక అనుమతులు మాత్రం లేవు. బట్టీలు వెదజల్లే కాలుష్యం, బూడిద దుమ్మూ ధూళితో బట్టీల సమీపంలో ఉన్న పంట దిగుబడులపై ప్రభావం పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ తీర్మానం కూడా తప్పని సరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతులు కూడా తీసుకోవాలి. ఇవేమీ పట్టించుకోకుండానే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చనే ఉద్దేశంతో పోటీ పడి మరికొందరు వ్యాపారులు ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. అటవీ ప్రాంతం, చెరువులు, కాల్వలకు సమీపంలో బట్టీలను ఏర్పాటు చేస్తూ విలువైన వనరులను కొల్లగొట్టేస్తున్నారు. ఇటుకల తయారీకి అనువైన మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని ఎగవేస్తూ రూ.లక్షల ఆదాయాన్ని వెనకేసుకుంటున్నారు. అధికారుల కనుసన్నల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. కానీ కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అధికారుల కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఉచిత విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారం చేసే యజమానులు విద్యుత్ శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు పొందిన తర్వాతనే విద్యుత్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. అలాకాక స్థానికంగా విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బందికి మామూళ్లతో ఎర వేస్తూ ఉచిత విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ కూడా రూ.లక్షల్లో ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది. క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ విద్యుత్ వాడకానికి అడ్డూ అదుపూ లేకుండా పోతోందన్న విమర్శలున్నాయి. కొంతమంది రైతులు ఇటుక బట్టీల యజమానులకు సాగు భూములను లీజుకు ఇవ్వడంతో వ్యవసాయ మోటార్ల నుంచే ఇటుక బట్టీలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. వలస కూలీలతో నిబంధనలకు విరుద్ధంగా వెట్టిచాకిరీ చేయిస్తున్నా కార్మిక శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. మండలంలో దాదాపుగా 10 నుండి 15 వరకు ఇటుక బట్టీలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకుంటే రూ.లక్షల్లో ఆదాయం ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది, కానీ ఏ ఒక్కరు కూడా నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా నడుపుతున్నారు. రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు ధ్రువీకరించిన వారికే అనుమతులు ఇస్తామని, ఇటుక బట్టీల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని చెప్పినా అవన్నీ మాటల్లోనే మిగిలిపోతున్నాయి. ఇకనైనా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ మరియు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## చిల్లకూరులో ఆక్రమణలకు గురైన ఐదు కోట్ల విలువచేసే స్మశాన స్థలం



**గూడూరు సూర్య వాస్తవం:** ఉమ్మడి నెల్లూరు జిల్లా,చిల్లకూరులో స్మశాన స్థలాన్ని కొందరు కబ్జా చేసి ఆక్రమించుకున్నారు. చనిపోయిన వారిని ఖననం చేయాలంటే చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. చిల్లకూరు మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 107 లో ఐదు కోట్ల రూపాయలు విలువ చేసే రెండు ఎకరాల స్మశాన స్థలాన్ని కొందరు కబ్జా చేసి లేఔట్లు వేసేందుకుసిద్ధమయ్యారు. స్మశాన స్థలాన్ని ఆక్రమించి ఆ స్థలంలో చదును చేసేందుకు మట్టి తోలి ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్నచిల్లకూరు టీడీపీ సీనియర్ నాయకులు పట్టాభి రెడ్డి, రామచంద్రా రెడ్డి,చిల్లకూరు గ్రామస్తులు చిల్లకూరు తహసీల్దార్ కి పిర్యాదు చేశారు. స్పందించిన తాసిల్దార్ ఫిర్యాదు ను పరిశీలించి,మంగళవారం రెవెన్యూ సిబ్బందిని అక్కడకు పంపించి సర్వే నిర్వహించి, జెసిబి ద్వారా ఆక్రమణలను తొలగించారు. ప్రభుత్వ భూములను, స్మశాన స్థలాలను ఆక్రమించడం చట్టరీత్యా నేరం అని, ఎవరైనా మండల పరిధిలో ఇటువంటి ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ ఆక్రమణలు తొలగించే కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పట్టాభి రెడ్డి, రామచంద్రారెడ్డి,గోవర్ధన్ యాదవ్, కమలాకర్ రెడ్డి,చిల్లకూరు గ్రామ రెవెన్యూ అధికారి గిద్దలూరు రమణయ్య,సర్వే అసిస్టెంట్ తరుణ్, గ్రామస్తులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా గూడూరు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో వక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ గారి దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్, సతీమణి మహేశ్వరి కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.





## గురుకుల విద్యార్థులను పరామర్శించిన ఆర్టీవో కిరణ్ కుమార్

**గూడూరు సూర్య వాస్తవం:** గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులందరికీ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నారని గూడూరు ఆర్టీవో కిరణ్ కుమార్ వెల్లడించారు. నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నాయుడుపేట, గూడూరు ,నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మంగళవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పరామర్శించి ఆరోగ్యంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఆర్టీవో కిరణ్ కుమార్ వైద్యులతో చర్చించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ కలుషితమైన ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై 30 మంది విద్యార్థులు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం చిన్నారుల పరిస్థితి బాగుందని ఇద్దరిని నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించడం జరిగిందని ఎప్పటికప్పుడు వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదే విధంగా అక్కడే ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులతో కూడా చర్చించారు. ఆర్డీవో వెంట, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, వైద్యులు ఉన్నారు.

## ఆడికృతిక ఏర్పాటుపై అధికారులతో ఎమ్మెల్యే పులివర్తి సమావేశం



**పాకాల సూర్య వాస్తవం:** పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ ఊట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి పై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయం వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో అధికారులు,స్థానికులతో ఆడి కృత్తిక ఏర్పాట్లపై ముందస్తుగా సమావేశం మంగవారం సాయంత్రం నిర్వహించారు. ఆడి కృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో చర్చించి,భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని,ఆలయం పరిసరాల చుట్టూ శానిటేషన్ చేయించాలని,ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు యంత్రాంగం ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజారెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయ

**తవణంపల్లి సూర్య వాస్తవం:** తవణంపల్లి మండలం అరగొండ ఎంపీటీసీ, అరగొండ మాజీ సర్పంచ్, జీ.కరీం, గాజుల పల్లె పంచాయతీ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేని పేద కుటుంబాల వారికి వివాహానికి పదివేల రూపాయలు ఎవరైనా చనిపోతే ఐదు వేల రూపాయలు సహాయం చేస్తానని గతంలో హామీ ఇచ్చిన విధంగా గాజులపల్లి లో మునస్వామి మరణ వార్త అందుకున్న జీ.కరీం వెంటనే స్పందించి నేరుగా మునస్వామి గృహానికి చేరుకుని వారికి ఆర్థిక సహాయం చేశారు. మునస్వామి కుటుంబాన్ని ఓదారుస్తూ తానున్నానని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం అందుకున్న మునస్వామి కుటుంబ సభ్యులు జీ.కరీం కు కృతజ్ఞతలు తెలియజేశారు.





# ఆసక్తికరంగా కిరణ్ అబ్బవరం 'క' టీజర్

కిరణ్ అబ్బవరం పుట్టినరోజు సందర్భంగా అతను నటించిన 'క' సినిమా టీజర్ విడుదలైంది. కిరణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన సినిమా ఈ 'క'. దీనికి సుజీత్, సందీప్ ద్వయం దర్శకత్వం వహించారు, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మాత. టీజర్ చూస్తే ఈ సినిమాలో విషయం వున్నట్టుగా కనపడుతోంది, అలాగే ఇది వైవిధ్యమైన కథతో వస్తున్నట్టుగా కూడా అర్థం అవుతోంది. సాయంత్రం మూడు గంటలకే చీకటి పడుతున్న కృష్ణగిరి అనే వూరిలో ఏమి జరుగుతోంది. ఆ వూరిలో జరుగుతున్న మిస్టరీ ఏంటి. సినిమాలో పోస్ట్ మేన్ గా కనపడిన కిరణ్ అబ్బవరం చాలా కొత్తగా కనపడుతున్నాడు. అతను ఇంతకు ముందు చేసిన సినిమాలకి ఈ సినిమాలో చేసిన పాత్రకి చాలా వైవిధ్యం కనపడుతోంది. పోస్ట్ మేన్ ఎందుకు ఇతరులకి వచ్చే ఉత్తరాలు చదువుతున్నారు, ఎవరు అతను, ఆ వూరు ఏదైనా పనిపైన వచ్చాడా? చాలా ఆసక్తికరంగా వున్న 'క' టీజర్. త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళం, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది.

# 'బచ్చలమల్లి 'సినిమా నుండి'మా ఊరి జాతరలో..

నరేష్, అమృత అయ్యర్ జంటగా నటించిన 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో...' అనే పాట చరణాలు విడుదల చేశారు. సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి రాజేష్ దండా, బాలాజీ గుప్తలు నిర్మాతలు. నరేష్ కెరీర్ లో ఈ 'బచ్చలమల్లి' సినిమా ఒక మంచి సినిమా అవుతుందని ఆ చిత్ర నిర్వాహకులు అనుకుంటున్నారు. ఈమధ్యనే విడుదలైన ఈ సినిమా టీజర్ ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, ఈ సినిమాలో నరేష్ పాత్ర వైవిధ్యంగా ఉంటుంది అని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో వున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు, ఈ పాటని శ్రీమణి రచించగా, గౌర హరి, సింధూరి విశాల్ పాడారు







# పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ ఎవరితోనో?

పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. 'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఒకవైపు అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తూనే, మరోవైపు ఆ తర్వాత సినిమా కోసం కథా చర్చలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. 'పుష్ప 2' తర్వాత అందుకు దీటైన కథల్నే ఎంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారాయన. ఇటీవలే మరో దర్శకుడు కలిసి అల్లు అర్జున్‌కి కథ వినిపించినట్టు తెలుస్తోంది. ఆయనే 'జైలర్' ఫేమ్... నెల్సన్. మరి ఈ కలయికలో సినిమా ఉంటుందా? అది 'పుష్ప 2' తర్వాతే ఉండొచ్చా? అనే విషయాలపై స్పష్టత రావల్సి ఉంది. అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ కూడా బన్నీ కోసం పురాణాలతో ముడిపడిన ఓ కథని సిద్ధం చేసినట్టు సమాచారం. మరి అల్లు అర్జున్ ఎవరి కథవైపు మొగ్గు చూపుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# డార్లింగ్ ప్రీ రిలీజ్ ఈవెంట్

ప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'దార్లింగ్'మూవీకి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని అతిధిగా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ 'దార్లింగ్ టీజర్, ట్రైలర్ చాలా ఎంటర్ టైనింగ్ గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టొరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టొరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టొరీ, కామెడీ కలిపి దార్లింగ్ తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ, ఎమోషన్, లవ్, యాక్షన్..ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శి లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ స్జబెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. స్ప్లిట్ పర్సనాలిటీ కాన్సెప్ట్ అదిరిపోయింది. లేడి అపరిచితుడు. ఇలాంటి కాన్సెప్ట్ తో సరిగ్గా చేస్తే ఎంత లాఫ్టర్ జనరేట్ చేయొచ్చో వూహించగలను. ట్రైలర్ చూస్తుంటే పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ అనిపిస్తుంది. ఇది అద్భుతంగా వుండాలని కోరుకుంటున్నాను. దర్శి అంటే నాకు చాలా ఇష్టం. హాయ్ నాన్న గోవా షూటింగ్ లో ఓ రోజు సరదాగా బయటికి వెళ్లాం. సరదాగా కబుర్లు చెప్పుకున్నాం. తను చేసే నటన, పాత్రలు ఇష్టం. ఈ డికేడ్ లోనే నాకు మోస్ట్ ఫేవరేట్ ఫిల్మ్ బలగం. బలగం హీరో ఫ్యాన్ గా ఈ ఈవెంట్ కి వచ్చాను. దార్లింగ్ కూడా దర్శి కెరీర్ లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. దార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు. ప్రియదర్శి మాట్లాడుతూ 'చిన్నప్పుడు చిరంజీవి గారిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని అన్న ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్ గ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్ కి నాని ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రథం నడిపే కృష్ణుడైతే ఆ దారిలో వెళ్ళే అర్జునుడిలా, నానిని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్ యూ. దార్లింగ్ తో తెలుగు సినిమా అశ్విన్ ని అడాప్ట్ చేసుకుంటుంది. నభా తీసుకొచ్చిన స్పిరిట్ ట్యాలెంట్ రాఘవ క్యారెక్టర్ ని మోటివేట్ చేసింది. తను రెండేళ్ళ తర్వాత ఒక ఫ్లేమ్ లా తిరిగొచ్చారు. ఇక నుంచి తిరుగుండదు. ప్రేక్షకుడు ఇచ్చిన టైమ్ కి వాల్యూ యాడ్ చేయాలని అనుకుంటా. ఒక మంచి సినిమా మీకు మళ్ళీ తిరిగివ్వాలి. మీరు మాకిస్తున్న ప్రేమని రెండితలు తిరిగివ్వాలని నేను అనుకుంటున్నాను' అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ 'కొత్త దర్శకులకు కొత్త కథలు రాసుకునే స్పూర్తిని నమ్మకాన్ని ఇచ్చే హీరో నాని గారు. . మా ప్రొడ్యూసర్స్ నిరంజన్ గారు, చైతన్య గారు కంటెంట్ ని బలంగా నమ్మారు. చాలా సపోర్ట్ చేశారు. దార్లింగ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. దర్శి సపోర్ట్ మర్చిపోలేను. కంటెంట్ ని చాలా స్టాం÷-రగ్ గా నమ్మారు. దార్లింగ్ లో కొత్త నభాని చూస్తారు' అన్నారు.




Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
సినిమా CINEMA
బుధవారం, 17 జూలై, 2024
విజయవాడ
08

# టీ20 జట్టుకి కెప్టెన్‌గా సూర్యకుమార్

కెప్టెన్ రోహిత్ శర్మ తన టీ20 కెరీర్ కు రిటైర్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో తదుపరి కెప్టెన్ ఎవరనే విషయంలో బీసీసీఐ రెండు రకాల ఆప్షన్స్ తో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

ఇంతకుముందు వరకూ హార్దిక్ పాండ్యా పేరు ప్రముఖంగా వినిపించే స్థానంలో ఇప్పుడు తాజాగా దాషింగ్ బ్యాట్స్ మెన్, స్కై మ్యాన్ గా పేరుపొందిన సూర్యకుమార్ యాదవ్ పేరు తెరపైకి వచ్చింది. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి వ్యూహంతో వెళ్తుందో ఇంకా స్పష్టత లేకున్నా హర్దిక్ తరుచుగా గాయాలు, ఫిట్ నెస్ సమస్యలతో మ్యాచ్ లకు దూరమవుతున్నాడు. ఈ నేపథ్యంలో సూర్య పేరు బయటకు వచ్చింది.

పాండ్యాను కెప్టెన్‌గా నియమించడంపై క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీ20 ప్రపంచకప్ లో ఈ ఆల్ రౌండర్ వైస్ కెప్టెన్ గా ఉన్నాడు. పాండ్యా నిస్సందేహంగా, టీమిండియా టాప్ సీమ్-బౌలింగ్ ఆల్-రౌండర్, ఇటీవలి ప్రపంచ కప్ లో పాండ్యా బంతితోనూ, బ్యాట్ తోనూ సత్తా చాటాడు. అయితే అతని ఎనిమిది సంవత్సరాల అంతర్జాతీయ కెరీర్ లో ఎన్నోసార్లు గాయాల కారణంగా మ్యాచ్ లకు దూరమయ్యాడు. వీటి కారణంగానే టెస్ట్ మ్యాచ్ లకు దూరంగా ఉండాలని పాండ్యా నిర్ణయించుకున్నాడు. జాతీయ జట్టు కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్ అప్పగించడానికి బీసీసీఐలోని ఓ వర్గం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీ20 ర్యాంకింగ్ లో ఇప్పుడు సూర్య ఇండియా నుంచి నంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. 2022 టీ20 ప్రపంచకప్ తరువాత ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో జరిగిన సిరీస్ లో కెప్టెన్ గా విజయవంతం అయ్యాడు. అతడి కెప్టెన్సీ శైలిని ఆటగాళ్లు కూడా ఇష్టపడుతున్నారని కూడా బోర్డు అభిప్రాయాలను సేకరించింది. భారత జట్టు కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కొత్త కెప్టెన్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తారని సమాచారం. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నాయకత్వం వహిస్తున్నప్పుడు గంభీర్, సూర్య కలిసి ఆడారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఈ వారం గంభీర్‌ను వారి మొదటి టీమ్ ఎంపిక( శ్రీలంక పర్యటన) సమావేశానికి కలువనుంది. ఈ సమావేశంలోనే వారు కెప్టెన్ విషయంపై చర్చించే అవకాశం ఉంది.



టీమిండియా కెప్టెన్ అనగానే మనకు టక్కున గుర్తుకొచ్చేది రోహిత్ శర్మ.ఎందుకంటే 2024 టీ20 ప్రపంచకప్‌ని తన సారథ్యంలో టీమిండియా టీమ్ ఈ టోర్నీని భారత్‌కి దక్కేలా చేశారు.అంతేకాదు ప్రపంచకప్ సొంతం చేసుకున్న అనంతరం రెస్ట్ మూడ్‌లో ఉన్న రోహిత్ అమెరికా టూర్‌కి వెళ్లి ఎంజాయ్ చేస్తున్నాడు. తాజాగా అమెరికాలోని డల్లాస్‌లో ఓ ప్రోగ్రామ్‌లో పార్టీస్‌పేట్ చేశాడు. అక్కడున్న ఇండియన్ ఫ్యాన్స్‌ని అప్యాయంగా తెలుగులో పలకరించాడు. ఎందుకంటే డల్లాస్‌లో ప్రవాస తెలుగువాళ్లు అధిక శాతం నివసిస్తుం టారు ఇక్కడ. అందుకే వారిని ఉద్దేశించి తెలుగులో మాట్లాడి అందరికి షాక్ ఇచ్చారు.


# తెలుగులో మాట్లాడిన రోహిత్‌శర్మ..!

ఓ వ్యక్తి ఎలా ఉన్నారని తెలుగులో క్వచ్చన్ వేయగా దానికి బదులుగా రోహిత్ శర్మ ఎలా ఉన్నారంటూ బదులిచ్చాడు. దీంతో అక్కడున్న ఆడిటోరియం అంతా కేరింతలతో మారుమోగిపోయింది. ఈ వీడియో చూసిన తెలుగు అభిమానులందరూ తన మాటలకి ఫిదా అవుతున్నారు. అంతేకాదు రోహిత్‌ని డైరెక్ట్‌గా చూసిన ఆనందంలో తెలుగు అభిమానులు ఫుల్ ఖుషీగా ఫీల్ అవుతున్నారు. అంతేకాదు ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇందులో ఇంకో ట్విస్ట్ ఏంటంటే రోహిత్ శర్మకి ఇంతకు ముందే తెలుగు టచ్ ఉంది. ఎందుకంటే రోహిత్ శర్మ తల్లిగారిది ఏపీలోని వైజాగ్. తండ్రి మాత్రం మహారాష్ట్రకి చెందిన వ్యక్తి.దీంతో అటు తెలుగు, ఇటు హిందీ, ఇంగ్లీష్ భాషలు వచ్చు.ఇక టీ20 ప్రపంచకప్ 2024 విషయానికి వస్తే.. తన సారథ్యంలో ఈ కప్‌ని భారత్‌కి అందించి అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు స్వస్తి పలికాడు. ఇక టెస్ట్, వన్డే మ్యాచ్‌లు తన ఫార్మాట్లలో కంటిన్యూ అవుతాయని క్లారిటీ ఇచ్చాడు. అంతేకాదు ఇంకో విషయాన్ని కూడా షేర్ చేసుకున్నాడు. నేను దేని గురించి ఎక్కువగా థింక్ చేయనని తెలిపాడు. ఒక విషయం చెప్పాలనుకుంటున్న అది ఏంటంటే.. కొంతకాలం పాటు టెస్ట్, వన్డే టెస్ట్ పార్మాట్‌లలో మళ్ళీ తన గేమ్‌ని త్వరలోనే వీక్షిస్తారని హిట్ మ్యాన్ తెలిపాడు.ఇక ఇదిలా ఉంటే..ఈ ఏడాదిలో జరగబోయే వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో పాటుగా వచ్చే సంవత్సరం జరిగబోయే ఛాంపియన్స్ ట్రఫీ వన్డే టోర్నీలో సైతం భారత కెప్టెన్‌గా హిట్ మ్యాన్ సారథ్యం వహించనున్నాడని బీసీసీఐ సెక్రటరీ జైషా ప్రకటించారు. ఈ మంథ్ ఎండింగ్‌కి టీమిండియా 3 టీ20లు, వన్డేల కోసం శ్రీలంక పర్యటనకు వెళ్ళనుంది. ఈ పర్యటనతో టీమిండియా నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తన బాధ్యతలను తిరిగి స్వీకరించనున్నారు. అంతేకాదు టీ20 సిరీస్‌కు వచ్చే ఆటగాళ్లను ఎంపిక చేసే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. విరాట్ కోహ్లీ, శ్రీలంక పర్యటనతో మైదానంలోకి రీ ఎంట్రీ ఇస్తారా..? లేక ఈ టూర్ నుంచి కూడా వారందరికి రెస్ట్ ఇవ్వనున్నారా అనేది ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. మరో రెండు రోజుల్లో ఈ పర్యటనకు భారత జట్టు సభ్యులను అనౌన్స్ చేసే ఛాన్స్ కనిపిస్తోంది.




# ఆ నలుగురు టీమ్‌లో ఉండాలని గంభీర్ డిమాండ్!

కోచ్‌గా తన సరికొత్త కెరీర్ అదిరేలా ఆరంభించాలని శ్రీలంక పర్యటనను గౌతమ్ గంభీర్ చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాడు. రాహుల్ ద్రవిడ్ స్థానంలో టీమిండియా ప్రధాన కోచ్‌గా గంభీర్ ఎంపికైన విషయం తెలిసిందే. జులై 27వ తేదీ నుంచి మొదలుకానున్న లంక పర్యటనతో గంభీర్ తన యాక్షన్ మొదలుపెట్టనున్నాడు. అయితే శ్రీలంకతో జరిగే టీ20, వన్డే సిరీస్‌లనే లక్ష్యంగా కాకుండా గంభీర్ సుదీర్ఘ ప్రణాళికలు వేస్తున్నాడు. వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టు కూర్పు సిద్ధం చేయాలనుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో నయా కోచ్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలనుకుంటున్నాడు. విశ్రాంతి పేరుతో కొన్ని సిరీస్‌లకు ఆటగాళ్లు దూరం అయ్యే పద్ధతిని గంభీర్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు. పనిభారం దృష్ట్యా స్టార్ క్రికెటర్లకు ప్రత్యేక విశ్రాంతి ఇవ్వాలని అతను భావించట్లేదు. దీంతో టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజాలను శ్రీలంక వన్డే సిరీస్‌కు ఎంపిక చేయాలని గంభీర్ యోచిస్తున్నాడు. వాళ్లతో పాటు జస్‌ప్రీత్ బుమ్రాను జట్టులో కొనసాగించాలని చూస్తున్నాడు. టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం దాదారు ఆరు వారాల సమయం దొరికిందని, ఏ ఆటగాడికైనా ఈ విరామం సరిపోతుందని గంభీర్ భావిస్తున్నాడు. ప్లేయర్లందరూ అన్ని ఫార్మాట్లకు అందుబాటులో ఉండాలని, గాయమైతే కోలుకుని తిరిగి జట్టులో చేరాలని గంభీర్ ఇప్పటికే పేర్కొన్నాడు. జూన్ 29న టీ20 వరల్డ్ కప్ ఫైనల్ జరిగింది. వచ్చే నెల 4వ తేదీన శ్రీలంక వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. మరోవైపు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ నుంచి భారత జట్టుకు దూరమైన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌ను తిరిగి టీ20, వన్డే జట్టులో చేర్చాలని గంభీర్ భావిస్తున్నట్లు సమాచారం. అంతేగాక లంకతో టీ20 సిరీస్‌కు రాహుల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో హార్దిక్ పాండ్య దూరమయ్యే పరిస్థితులు ఉండటంతో రాహుల్ కెప్టెన్సీ బాధ్యతలు అందుకోవడం దాదాపు ఖాయమనిపిస్తుంది. మరో రెండు రోజుల్లో శ్రీలంక పర్యటనకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించనుంది.




# విజేతల నైట్ పార్టీ.. అల్కరాస్‌తో క్రెజికోవా డ్యాన్స్



వింబుల్డన్ విజేతలకు నిర్వాహకులు డిన్నర్ పార్టీ ఇచ్చారు. ఈ క్రమం లో పురుషుల సింగిల్స్ విజేత అల్కరాస్, మహిళల సింగిల్స్ విజేత క్రెజికోవా డ్యాన్స్ చేశాడు. వీరి డ్యాన్స్‌లతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. లండన్ వేదికగా వింబుల్డన్ టోర్నీ ముగిసింది. దేశ, విదేశాల నుంచి పదుల సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. దాదాపు 35 రోజుల టోర్నీకి ముగింపు పలికారు నిర్వాహకులు. పురుషుల సింగిల్స్ విభాగంలో స్పెయిన్ ఆటగాడు కార్లోస్ అల్కరాస్ వరుసగా రెండో ఏడాది విజేతగా నిలిచాడు. చిన్న వయస్సులో వింబుల్డన్ గెలుచుకున్న ఆటగాళ్ల జాబితాలో చోటు సంపాదించుకున్నాడు. విజయం సాధించిన ఆనందంలో అల్కరాస్‌కు మనసులో ఏం ఆలోచన వచ్చిందో తెలీదు. మైదానం నుంచి అందరూ వెళ్లిపోయారు. నిర్వాహకుల అనుమతి కప్ పట్టుకుని ఖాళీగా ఉన్న మైదానంలోకి వెళ్లి అంతా తిరిగాడు. ఫైనల్ మ్యాచ్‌లో తాను ఆడిన తీరును గుర్తు చేసుకున్నాడు. ఇక్కడ నుంచి అసలు సందడి మొదలైంది. వింబుల్డన్ సంప్రదాయం ప్రకారం..విజేతలకు డిన్నర్ పార్టీ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. టోర్నమెంట్‌లో గెలిచిన విజేతలకు ఆదివారం రాత్రి ఘనంగా పార్టీ ఏర్పాటు చేశారు. ఆటగాళ్లతోపాటు యూరప్‌లోని ప్రముఖులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలు డ్యాన్స్ చేయాలి. విజేతలు షూట్ ధరించి హాజరయ్యారు. అయితే కప్పు పట్టుకుని నార్మల్‌గా లెగ్స్ షేక్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ నిర్వాహకులు సున్నితంగా తిరస్కరించారు. చివరకు పాప్‌సింగర్ దువా లిపా ఓ హిట్ సాంగ్‌కు పురుషుల సింగిల్స్ విజేత అల్కరాస్-మహిళ సింగిల్స్ విజేత క్రెజికోవా కలిసి వేదికపై డ్యాన్స్ చేశాడు. వీరి డ్యాన్స్‌కు మిగతావాళ్లు ఫిదా అయిపోయారు. టోర్నీలో గెలిచిన తర్వాత నిర్వాహకులు మైదానంలో అల్కరాస్‌కు డ్యాన్స్ విషయాన్ని చెప్పారు. నైట్ పార్టీలో కచ్చితంగా డ్యాన్స్ చేయాలని సూచన చేశారు. తాను మైదానంలో తన ప్రతాపం చూపిస్తానని, డ్యాన్స్ చేయడం నావల్ల కాదన్నాడు. డ్యాన్స్ చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నాడు. అన్నట్లుగా క్రెజికోవాతో కలిసి డ్యాన్స్ చేశాడు అల్కరాస్.